విషయసూచిక.

పరిషత్ప్రయోజనములు.

తెనుఁగుభాషను, వాఙ్మయమును, అభివృద్ధి నొందించుటయు, ఆవిషయమునఁ బరిశ్రమ చేయువారలకుఁ బ్రోత్సాహ మొసంగుటయు నీపరిషత్తుయొక్క ప్రయోజనములు. ఈపనిని నెఱవేర్చుటకై యవలంబింపఁదగు మార్గములలోఁ గొన్ని యీక్రిందఁ బొందుపఱుపఁబడు చున్నవి :—

i తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వాంకష మగునిఘంటు వొకటి రచించి ప్రచురించుట;

ii తెలుఁగుభాషకు సజాతీయేతరభాషలతోఁ గలసాదృశ్యములను సాకల్యముగ నిరూపించుచు నొకవ్యాకరణము రచించి ప్రచురించుట;

iii ఆధునికశాస్త్ర గ్రంథరచనయందుఁ బ్రయోగించుటకునై పారిభాషికపదములను నిర్ణయించి వివరించు నొకశబ్దకోశమును సిద్ధముచేయుట;

iv ఆంధ్రదేశప్రాచీనచరిత్రాంశపరిశీలనకుఁ బ్రోత్సాహ మొసంగుటయు, లభ్యములైన వానిలో మిక్కిలి విశ్వసనీయములైన యాధారముల సాహాయ్యమున సవిస్తరముగాఁ దెలుఁగు దేశముయొక్కయుఁ బ్రజలయొక్కయుఁ జరిత్ర మొకటి రచించి ప్రచురించుటయు;

v సర్వవిషయములనుగుఱించి చేయఁదగు గ్రంథరచనకుఁ బ్రోత్సాహ మొసంగుట;

vi ఆంధ్రభాషలోని మంచిగ్రంథములఁ బండితపరిష్కారము చేయించి నిర్దుష్టముగఁ బ్రచురించుట;

vii తెలుఁగుభాషకును వాఙ్మయమునకును సంబంధించిన విషయములను చర్చించు నొక పత్రికను బ్రకటించుట;

viii తెలుఁగువాఙ్మయమునకు సంబంధించిన విషయములను గుఱించి చర్చించుటకుఁగాను సాంవత్సరికసభల నేర్పాటుచేయుట;

ix తెలుఁగు సాహిత్యవిషయమునఁ బరీక్షలఁ గావించి పారితోషికములను, సాహిత్య పట్టములను, యోగ్యతాపత్రికలను నొసంగుట;

x ఒక పుస్తకభాండాగారమును స్థాపించి సాగించుట యిందు బ్రధానముగాఁ దెలుఁగు గ్రంథము లుండవలయును; వ్రాఁతప్రతులుగూడ నుండవలయును;

xi తెలుఁగుభాషయొక్కయు వాఙ్మయముయొక్కయు నభివృద్ధికి నుపకరించు నన్ని కార్యములను జేయుట.


MADOFNA SURLPARKAAS ROUW ALBESTIERDER VAN HET GOLCON
E RYK.

మాదన్న మంత్రి.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

సంపుటము ౧౮. { శుక్ల నామసంవత్సరము / ఆశ్వయుజ కార్తికమాసములు. } సంచిక ౪.

అక్కన్నమాదన్నలు.

— జయంతి రామయ్యపంతులుగారు, బి. ఏ., బి. యల్. —

అక్కన్నమాదన్నగార్ల పేళ్లు తెలియనివారు తెలుఁగుదేశములో లేరని యే చెప్పవచ్చును. ఎవరయిన నిద్దఱు కలసి మెలసి స్నేహముగా నున్నయెడల వారక్కన్నమాదన్నగార్లవలె నున్నారని చెప్పుదురు. కాని యీ యక్కన్నమాదన్న లెవ్వరో చక్కగాఁ దెలిసినవారరుదు. వారిసమకాలికుఁడై నట్టియు వారిని స్వయముగా నెఱిఁగినట్టియు "హ్యావర్టు" (Havart) అను డచ్చిదేశస్థుఁడు, తనపేరటఁ బ్రకటించుచుండిన "హ్యావర్టు" అనుపత్రికలో నీసోదరులవృత్తాంతము కొంత వారిప్రతిబింబములతోఁగూడఁ బ్రకటించెను. దాని సారాంశము రాజకీయశాసనాధికారిగారు 1914-15 వ సంవత్సరపుఁ గార్యనివేదనములోఁ బ్రకటించిరి. దీని యాంధ్రానువాదము తెలుఁగువారికిఁ దెలియుటకై యీ క్రింద నుదాహరించుచున్నాఁడను.

హ్యావర్టుగారు చెప్పిన దేమనఁగా:—

అక్కన్న మాదన్న లన్నదమ్ములు. తొలుత మిక్కిలి బీదవారలు. గోలకొండనవాబు అబ్దుల్లాకుతుబ్‌షా అను నతఁడు రాజ్యము చేయుచున్నప్పుడు, వీరిరువురును నవాబుగారి మంత్రియు, మీరుజుమ్లా యను సుప్రసిద్ధబిరుదము గలవాఁడును నగు సయ్యదు ముస్తఫా యనునతనియొద్ద క్రీ. 1666 వ సంవత్సరములో నెలకుఁ బది "గిల్డర్లు" (Gilders) జీతముమీఁద "మరాబులు"గాఁ బ్రవేశించి క్రమక్రమముగా వృద్ధిలోనికి వచ్చిరి. మాదన్నకు సూర్యప్రకా

శరా వను నామాంతర ముండెను. ఈతఁడు తెలివిగలవాఁడు. అక్కన్న యశస్త్రదుర్జనుఁడు. వీ రుచ్ఛస్థితికి వచ్చిన కాలములో వీరియజమానుఁ డయిన మీరారు జుమ్లా పదభ్రష్టుఁ డయ్యెను. దీని కీయక్కన్నమాదన్నగార్లే కారకులేమో యని కొంద ఱనుకొనిరి. మాదన్న క్రమముగా నవాబుగారియొద్ద సన్నిధానవర్తియు సర్వకార్యధురంధరుఁ డయ్యెను. నవాబుగారు రాజ్యభారమంతయు మాదన్నయం దుంచి తాను జీవనార్థము 75000 డోలర్లధనము తీసికొనుచుండెను. మాదన్నకు హిందూస్థానీ పారసీకభాషలయందును దేశభాషలయందును పాండిత్య ముండెను. ఆయన రాజవైభవ మనుభవించుచుండెడువాఁడు. ఆయన బంగారు పల్లకి యెక్కి వీథులవెంట వెళ్ళునప్పుడు జను లెక్కడివారక్కడ నిలిచి యాయనను గౌరవించుచుండెడివారు. ఆయనకు దచ్చి వారియం దధికాదర ముండెడిది.

అబ్దుల్లాకుతుబ్‌షా (క్రీ 1611-22) యనంతరము అబుల్‌హాసన్ అను నతఁడు రాజయ్యెను. ఈతనికి తానీషా యను బిరుదము గలదు. ఈతనియొద్దఁ గూడ నీయక్కన్నమాదన్నలు గొప్పయుద్యోగములలోనే యుండిరి. క్రీ 1685 వ సంవత్సరములో ఢిల్లీచక్రవర్తియైన ఆరంగజేబు గోలకొండపైకి దండెత్తి వచ్చి ముందుగా మాదన్నయిల్లు చూఱగొనియెను. పట్టణములోని ప్రజయంతయు భయభ్రాంత మయ్యెను. మాదన్న రాజద్రోహము చేసి ఆరంగజేబునకు తోడ్పడె నని ప్రవాదము కలిగెను. కొందఱు జనులు రాజానుమతిని బొంది యంతదనుక రాజగారి యంతరంగమిత్రులుగా నుండిన యక్కన్నమాదన్నలను వీథులవెంట నీడ్చికొనిపోయి పరిభవించి చంపిరి. వారి తలలు నఱకి మాదన్న తలను ఆరంగజేబునకుఁ బంపి, అక్కన్నతలను, ఏనుఁగుకాలిక్రిందఁ బెట్టి త్రొక్కించిరి. ఢిల్లీసేన గోలకొండపట్నము క్రీ 1685 వ సంవత్సరము అక్టోబరు నెల ది 29 తేదీని ప్రవేశించెను. అక్కన్నమాదన్నగార్లహత్య యాదినముననో లేక యానెల 30-31 తేదీలలోనో జరిగియుండును. 1687 వ సంవత్సరములో తానీషానుపట్టుకొని దౌలతాబాదుకోటలోఁ జెఱలో నుంచిరి.

ఇంతవఱకు హ్యూపద్దుగారు చెప్పినవృత్తాంతము. అక్కన్నమాదన్నలు తెలుఁగువారనియు, రామదాసుచరిత్రకథానాయకుఁడును రామదాసను నపరనామముగలవాఁడు నగు కంచెర్ల గోపన్నకు మేనమామ లనియు నొకవదంతి తెలుఁగుదేశమునఁ గలదు. కాని, దీనికిఁ దగిన యాధారములు కనఁబడ

లేదు. గోలకొండదేశములోని వరంగలుపట్టణము (ఏకశిలానగరము) లో, పింగళి నరసింహారావు పింగళి అక్కన్న అను మహారాష్ట్రులు గలరు. వీరికి "జీశముఖు" లను బిరుదము గలదు. వీరు అక్కన్నమాదన్నల వంశమువా రని ప్రతీతి గలదు.

౧౩౫౦ వ శకసంవత్సర ప్రాంతమందు, కర్ణాటరాజ్యమును పాలించిన దేవరాయల మంత్రులు- లక్కన్నమాదన్న లనువారిద్దఱుండెడివారు. వారును అన్నదమ్ములే. సోమ్మాయమ్మ యనునామెకొడుకులు. విష్ణువర్ధనగోత్రులు. వారికిః కన్నడమందు "హెగ్గడదేవగళు" (ప్రెగ్గడదేవులు) అను బిరు దుండెడిది. వీరు వేఱు, గోలకొండమంత్రు లైన అక్కన్నమాదన్నలు వేఱు నని వేఱే చెప్పనక్కఱ లేదుకదా.

(ఈ మాదన్నగారి ప్రతిబింబమును మాకు ఆంధ్రపత్రికాధిపతు లొసంగిరి. అక్కన్నగారి ప్రతిబింబము ముందు లభించినపుడు ప్రచురించెదము.)

త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు.

ప్రతివాదవిమర్శనము.

సాహిత్యవిద్యాప్రవీణ- బులుసు వేంకటరమణయ్యగారు, విజయనగరము.

క్రిందటి యాంధ్రసాహిత్యపరిషత్పత్రికాసంచికయందు శ్రీవిక్రమదేవవర్మగారు నా "త్రిలింగము- తెలుఁగు- తెనుఁగు" అనువ్యాసమునకుఁ బ్రతివాదమును బ్రకటించిరి. శ్రీవిక్రమదేవవర్మగారు పెద్దలు. సుప్రసిద్ధాంధ్రపండితులు. బహుగ్రంథద్రష్టలు. అట్టివారికి బాలుఁడ నగు నేను దిరిగి సమాధానమిచ్చుట సాహసమే యగును. కాన శ్రీవిక్రమదేవవర్మగారు క్షమించి నాయీ సమాధానమును బరికింతురుగాక !

నేను నావ్యాసమున "మఱికొందఱు...............తలకళింగమునుండి తెలుఁగు పుట్టిన దని చెప్పుచున్నా" రని వ్రాసితి ననియుఁ, దలకళింగమునుండి తెలుఁగు పుట్టిన దని చెప్పినవారు "మఱికొందఱు" కాక శ్రీవిక్రమదేవవర్మగారే యనియు వారి ప్రతివాదమునఁ గలదు. నేను "శ్రీవిక్రమదేవవర్మగారిట్లనుచున్నా" రని వ్రాయకుండుట తప్పే యగును. కాని వారు సాహిత్యపరిషత్పత్రిక 16 వ సంపుటము 2 వ సంచికలో వ్రాసిన "కళింగదేశవృత్తాంత" మనువ్యాసమునందలి "ఉత్కళింగమే యుత్కళముగాను, తలకళింగమే తెలుఁగుగాను మాఱిన దని కొందఱయభిప్రాయము. అట్టియభిప్రాయ మగ్రాహ్యము కాదు." అనువాక్యద్వయముం బట్టి నాతప్పంతగా లే దేమో యని యనుకొనుచున్నాను. ఇప్పటి శ్రీవిక్రమదేవవర్మగారి వ్రాఁతలంబట్టి యట్టియభిప్రాయము కలవారు వారొక్కరే యని తేలుచున్నది.

నేను బ్రతిపాదించిన విషయమునఁ గొంత ప్రాచీనమును గొంత నవీనము నుండవచ్చును. గంజాముమండలమునఁ గొంతభాగము తెలుఁగుదేశ మనుటచే శ్రీవిక్రమదేవవర్మగారికిఁ గోపము కలిగి యుండవచ్చును. కాని నాయూహ కేవలము నిరాధారము కాదని నాశక్తికొలఁది నొసంగిన ప్రమాణములు చెప్పగలవు. తమకుఁ బ్రతికూలము లగుప్రమాణము లన్నియుఁ బ్రక్షిప్తము లనియు నసందర్భము లనియుఁ బలికినచో నిఁకఁ బ్రమాణముల నీయవలసిన యవసరమే లేదు.

ఒక్కలింగమును, ఒక్కపర్వతమును గలమాత్రమున నయ్యది తెలుఁగుదేశపుసరిహద్దు కాఁగల దని మాత్రము నాయాశయము కాదు. త్రిలింగము

నుండి తెలుఁగు పుట్టిన దని యామూఁడులింగములను నిర్ణయించిన మనప్రాచీనాంధ్రలాక్షణికులయందును శ్రీవిక్రమదేవవర్మగారి యాక్షేపణ కవకాశముండును. అపుడును గాశేసు లన రామలింగేసు లని యనుకొనవలసియుండును. అయ్యది సముచితయుక్తియా ?

నేను ద్రాక్షారామభీమేశునకును, మహేంద్రగిరిపైనున్న గోకర్ణేశ్వరునకును నభేద మొనర్పలేదు. నామతమున ద్రాక్షారామము నొకయెల్లయే కాదు. నే నాయెల్ల నంగీకరించినపుడు గదా యభేదతా సమర్థనపర్యంతానుధావనము సంభవించుటకు- నావ్యాసమునందలి యేవాక్యము భీమేశగోకర్ణేశుల కభేదము చెప్పుచున్న దని శ్రీ విక్రమదేవవర్మగారు నుడివిరో తెలియకున్నది. మఱియు వారు "విద్యాప్రవీణుఁడుగారు గోదావరిమండలస్థిత భీమేశలింగమునకును గంజాముమండలమందలి మహేంద్రగిరికిని ముడిపెట్టి యెల్ల నేర్పఱుచుట" అని లిఖించిరి. కాని నావ్యాసమును బాగుగఁ దిలకించినచో నేను ముడిపెట్టినది మంథనకాళేశ్వరమునందలి భీమేశ్వరునకును, గోకర్ణేశ్వరునకును గాని, వా రనుకొనినట్లు కాదని తెలియకపోదు.

మహేంద్రగిరి కలదేశము కళింగదేశము కావచ్చును. అంతమాత్రమున మన కేమియు విరోధము లేదు. తారానాథుఁ డనుబౌద్ధగ్రంథకర్త యాంధ్రదేశమునకుఁ ద్రిలింగ మనునామాంతరము కల దనియుఁ, గళింగము త్రిలింగములోని యొకభాగ మనియుఁ జెప్పియున్నాఁ డనునానుడిని శ్రీ విక్రమదేవవర్మగారు క్రిందటివ్యాసముననే తిలకింపఁగలరు.

శ్రీ వర్మగారువ్రాసిన "కళింగదేశవృత్తాంతము" నందుఁ గూడఁ దద్దేశపరిమితివిషయమునై పెక్కు భిన్నాభిప్రాయములు కల వని వారే నిరూపించిరి. అయ్యవి పరస్పరవిరుద్ధములై కూడనున్నయవి. అనఁగా- కొన్నిమతములంబట్టి యుత్కళమును,- మఱికొన్నిమతములంబట్టి యాంధ్రమును లోపించుచున్నవి.

"ఏతే కళింగాః కౌన్తేయ! యత్ర వైతరిణీ నదీ"

అనునీమహాభారతవచనము ప్రస్తుతకాలమున నుత్కళదేశముగ వ్యవహరింపఁబడుచున్న వైతరిణీనదీపరిసరభాగము కళింగ మని నిరూపించుచున్నది. ఈవైతరిణీనది కటకమహానగరమునకు నావలఁ జాలదూరముగఁ గలదుకదా!

"ససాగరం సమాసాద్య గంగాయాః సంగమే నృప
నదీశతానాం పంచానాం కృత్వా చక్రే సమాప్లవమ్॥
తత స్సముద్రతీరేణ జగామ వసుధాధిపః
భ్రాతృభి స్సహితో వీరః కళింగాన్ప్రతి భారత."

అనుమహాభారతారణ్యపర్వమునందలి శ్లోకద్వయమువలన గంగాసాగరసంగమమునఁ గేవల సముద్రతీరమునఁ గళింగదేశ మున్నట్లు సూచిత మగునని శ్రీవిక్రమదేవవర్మగారే నుడివిరి. ఈ యుపరినిరూపిత ప్రమాణద్వయముం బట్టి యుత్కళదేశము లోపించి వంగదేశానంతరము కళింగదేశమే యని తెలియుచున్నదిగదా !

"జగన్నాథా త్పూర్వభాగా త్కృష్ణాతీరాంతరం శివే
కళింగదేశ స్సంప్రోక్తో వామమార్గపరాయణః"

అను సర్వాచీపతంత్రగ్రంథములలోని దగు శక్తిసంగమతంత్రమందలి శ్లోకమువలన జగన్నాథక్షేత్రముయొక్క పూర్వభాగము మొదలు కృష్ణానదీతీరమువఱకుఁ గళింగదేశ మయినట్లు తెలియు ననియును, కళింగదేశముయొక్క దక్షిణసీమ ద్రావిడదేశ మని కొంద ఱందు రనియును, శ్రీవిక్రమదేవవర్మగారి వ్యాసమునందే చూడనగును. ఈ ప్రమాణద్వయముంబట్టి యాంధ్రదేశమే లోపించినదిగదా !

ప్రతాపరుద్రదేవగజపతికిఁ బ్రతినిధిగ రాజమహేంద్రవరమున రామరాయానందుఁ డుండి పాలించుచుండినట్లు చైతన్యచరితామృతమునఁ జెప్పఁబడియుండుటవలనను "గంగాగోదావర్యో ర్మధ్యే కళింగదేశే" అని యుత్కళులు సంకల్పసమయమున నుచ్చరించుచుండుటవలనను గంగానది మొదలు గోదావరివఱకును గళింగదేశ మైనట్లు కొందఱ యాశయ మని శ్రీవిక్రమదేవవర్మగారు వ్రాసిరి. ఈమతమున నుత్కళమునకే కాక విహారము మొదలగు భాగాంతరములకును లోపము సంభవింపవచ్చును. ఈవిధమున వింతవింత లగునభిప్రాయముల కాలవాల మగు కళింగదేశముయొక్క పరిమాణము నిదమిత్థమ్మని నిర్ణయించుట దుర్ఘటముకదా !

తారానాథవచనముంబట్టియు సుప్రసిద్ధు లగు శ్రీశేషాద్రిరమణకవులు "నిజాంరాష్ట్రాంధ్రప్రశస్తి*" యం దిచ్చిన "జగన్నాథా దూర్ధ్వభాగం.......... తావ దంధ్రాభిధో దేశః" ఈ మొద లగు ప్రమాణములంబట్టియు నిది యంతయుఁ దెలుఁగుదేశమే యనియుఁ, గళింగ మాంధ్రమునందలి యొకభాగ మనియుఁ దెలియవచ్చుచున్నది. కావఁ బ్రమాణములకొఱకే పరుగులిడినచో ననేకరీతుల ప్రమాణములు లభింపఁగలవు. అవ్యవస్థిత మగు కళింగదేశపరిమాణముం బట్టి "కళింగదేశమునందలి మహేంద్రగిరిని దెలుఁగుదేశాంతర్గతము చేయుట యతి

*హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయరజతోత్సవమున వెలువడిన రజతోత్సవ సంచిక (పు.౨.) యందీవ్యాసము చూడనగును.

విచిత్ర' మనివ్రాయుట సాహసము. ఒకవేళ మహేంద్రగిరి కళింగదేశస్థమే యైనను ఆంధ్రము-కళింగాంధ్రము—అనువ్యవహారములు నేఁటికిని బ్రసిద్ధములగుట నది కళింగాంధ్రముయొక్క యెల్లయైనం గావచ్చును. ఆంధ్రము వేఱు రాజ్యము కావచ్చును. కళింగము వేఱు కావచ్చును. కాని త్రిలింగమునకును గళింగమునకును వైరుధ్యము లేదు. కళింగదేశమునంగూడఁ గొంతవఱ కాంధ్రభాష మాటలాడుచుండుటంబట్టి యైనను మహేంద్రగిరినిసరిహద్దుగా నేర్పఱుచుట (త్రిలింగమునకు) తప్పిదము కానేరదు.

లింగమును, నగమును గల ప్రతిచోటు నెల్ల యని నే ననలేదు. అట్లుండి—యాదేశమునఁ దెలుఁగుభాష వ్యవహారమున నుండవలెను. కాననే నేను తెలుఁగువారు వసించుతా వనియుఁ దలఁపలేదు. తెలుఁగువారు వసించుతావే యైనచో ఖరగపురాదివిహారవంగప్రదేశములందు మనవారు నివసించుచుండుట నయ్యవియుఁ ద్రిలింగాంతర్భూతములు కావలసివచ్చును. కాఁగా శ్రీవిక్రమదేవవర్మగారు "లింగయుక్తనగమునే యెల్లగా గ్రహించినచో సేతుహిమాద్రులకు ముడిపెట్టవీలగు"నని యధిక్షేపింప నక్కఱలేదు.

బ్రహ్మాండపురాణమునఁ గల ''శ్రీశైలభీమకాళేశ—

అనుశ్లోకమునందలి శ్రీశైలభీమకాళేశమహేంద్రగిరులకూరుపే దానిని బ్రక్షిప్తముగాఁ జెప్పక చెప్పుచున్న దని శ్రీవిక్రమదేవవర్మగారు వ్రాసియున్నారు. కాని యెట్లు ప్రక్షిప్త మని నిరూపించునో యించుకంతయు నాకు బోధపడకున్నది. దూరదూరమున నున్నవానికూరుపు ప్రక్షిప్తములైనచో నెల్లలను నిరూపించునన్నియుఁ బ్రక్షిప్తము లనియు, నసందర్భము లనియు ననవలసివచ్చును.

తలకళింగమునుండి తెలుఁగు పుట్టిన దని వాదించు శ్రీవర్మగారు తలకళింగపు టెల్లలను గాని, తద్విషయమును మఱి దేనినిగాని చెప్పియుండలేదు. శ్రీవర్మగారు త్రిలింగమునుండి తెలుఁగుపుట్టిన దనుటకంటెఁ దలకళింగమునుండియే పుట్టిన దనుట యధికతరయుక్తియుక్త మని వ్రాసిరి. అందులకు వారు నిరూపించిన కారణములఁ గనుఁడు. "చెప్పఁబడిన మూఁడులింగములును సృష్ట్యాదిసంభవములు గాక, యేకకాలప్రతిష్ఠితములు గాని కావనుట నిశ్చయము. ఆలింగముల ప్రతిష్ఠకు మునుపు తన్మధ్యదేశము నామశూన్యముగ నుండెననుట యసమంజసము." అని వారియూహము. కాని యిది యుక్తము కాదు. ఆమూఁడులింగములు సృష్ట్యాదిసంభవములో కావో మనము నిరూపింపఁజాలము.

అట్లే యయ్యవి యేకకాలప్రతిష్ఠితములు కావనుటలోఁ గూడ యుక్తి లేదు. ఒకవేళ నవి యేకకాలప్రతిష్ఠితములు కాకపోయినను, మూఁడులింగములును దయారయిన యనంతరమే యీ త్రిలింగవ్యవహారము వచ్చి యుండవచ్చును. ఆలింగములు లేకపూర్వ మీదేశము నామశూన్యమై యుండనక్కఱ లేదు. వ్యవహారాంతరము కల దనినచో నష్టమును లేదు. ఆవ్యవహారముతో మనకుఁ బ్రసక్తియును లేదు.

తలకళింగోద్భవమే యైనచోఁ దెలుఁగుదేశము బళ్ళారిమండలమువఱకును బ్రాఁకిపోవుట యుచితమా? కళింగాధినాథులను బెక్కండ్ర నోడించి యంధ్రమహాసామ్రాజ్యాధిష్ఠాపకుఁడును, ఆంధ్రభోజుండును, "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యను సూక్తి నెలకొల్పినవాఁడును నగు కృష్ణదేవరాయసార్వభౌముఁడు వాడిన దీతలకళింగమునుండి యుత్పన్నమైన తెలుఁగేనా? కాఁగా కృష్ణదేవరాయలు తెలుఁగు(తలకళింగము)రాయలా?

వీరిమతముచొప్పున నీరీతినే యుత్కళింగమునుండి యుత్కళ మేర్పడినచోఁ గ్రీస్తుశకము ౧౨౩౮—౬౪ నడుమఁ బరిపాలించిన నరసింహదేవునకుఁ గల "ఉత్తలకళింగసామ్రా"ట్టను బిరుదమున కౌచితి పొసఁగుటెట్లు? కాక యది యనాలోచితముగ నొసంగఁబడిన బిరుదమని శ్రీవర్మగారు తలంతురా?

"తెలుఁగుదేశమున నెన్నఁడును సంస్కృతము వ్యావహారికభాషగా నుండమిఁ దద్దేశము సంస్కృతసమాసయుక్త మగు త్రిలింగదేశ మని కాని, త్రినగదేశ మని కాని వ్యవహరింపఁబడియుండక తెలుఁగునాఁ డని వాడఁబడుచుండె ననుటయె యుక్తియుక్తము. కనుకఁ ద్రిలింగత్రినగపదములను బ్రకృతులనుట యనుచితము.................త్రిలింగత్రినగములను రెండుపదములర్వాచీనాంధ్రపండితులు కల్పించిన వికృతు లనియె యెఱుంగఁ దగు" నను శ్రీవిక్రమదేవవర్మగారు తాము తలకళింగమునుండి తెలుఁగు పుట్టిన దని వాదించునపుడు మాత్రము తెలుఁగుదేశమున సంస్కృతభాష వ్యావహారికభాషగా నుండె నని వాదింతురు కాఁబోలు? తలకళింగపద మపు డర్వాచీనపండితకల్పిత మగువికృతి కాదు కాఁబోలును.

తాఁ జేసినపని యెట్టిదైనను దానియందు నమ్మకము పోఁజాలదు. కావుననే నేను మఱల నీవ్యాసము వ్రాయనమకట్టితిని. కాన శ్రీవర్మగారు తమవ్యాసము చివరవ్రాసినశ్లోకమే నేనును వ్రాయవలసివచ్చును. కాని యంతటి సాహసము నాకు లేదు. ఇఁక విరమింతును.

పద్యాంధ్రవ్యాకరణము.

—। పరవస్తు చిన్నయసూరి ।—

ఉ. శ్రీమహిమాఖ్యదివ్యమహిషీనయనోత్పలచారుదీధితి
స్తోమ మనారతం బగుచుఁ జొత్స్నను బర్వుట నాఁగ మేచక
శ్రీ మెయిఁ దోఁచ నొప్పలరు శేషధరాగ్రనికేతనుండు భ
క్తామరపాదపోత్తము డుదారఫలప్రతిపాదిగావుతన్. ౧

గీ. ఆద్యభాషకు నేఁబది యక్షరములు, ప్రకృతికవి పదియాఱవది పలుకు లిందు
ముప్పదాఱు గుణవిధియన్యములు నశబ్ద, యోగవశమునఁ బిలుపు సామ్యమున దధికయన
ఆదులు పదాఱు స్వరములు కాదికములు, ముప్పదియు నాల్గు వ్యంజనంబులనఁ దనరు
బిందువు విసర్గనీయంబు వెలయు వ్యంజ, నములు నన నాద్యభాషఁ బన్నగనగేశ.

క. ఋౠఌౡలును నాల్గు వక్రత,మములు జఝశషాక్షరములు మానిన నవశి
ష్టములగు నలువదివర్ణము, లమరు ద్వితీయప్రకృతికి నగధరనిలయా. ౪

గీ. అత్వ మాత్వ మిత్వం బీత్వ ముత్వ మూత్వ
మెత్వ మేత్వ మైత్వం బొత్వ మోత్వ మౌత్వ
మర్ధపూర్ణబిందువు లచ్చు లయ్యె వికృతి
కంజనాభార్యమందిర కంజనాభ. ౫

గీ. అమరుఁ దెనుఁగునకును వ్యంజనములు కగచ
జయుగటడణతదనపబమయరలవస
హళము లిరువదిరెండు మంగాంగనాహృ
దంబురుహమిత్ర జలదవిడంబగాత్ర. ౬

గీ. తక్కుఁగలయట్టివర్ణము లత్సమాన్య, దేశజగ్రామ్యశబ్దయుక్తినిఁ బొసంగుఁ
గాన నలుదెఱఁగగు భాష గానవచ్చు, నక్షరములెల్ల నేఁబదే నబ్జనాభ. ౭

క. ఋౠఌౡచతుష్టయము విస, ర్గము ఝఞఢకారములను గణుతింపఁగఁ ద
త్సమభాషయంద కనఁబడుఁ, గమలాహితమిత్రనయన కమలాకమనా. ౮

గీ. హ్రస్వవక్రము లంత్యచజాక్షరములు, ఖండబిందువు సాంస్కృతికములు గావు
తత్సమముల నెకానొక తావునందు, దంత్యచజలర్ధబిందువు దనరు శౌరీ. ౯

క. అమరు ననుస్వారము సి, ద్ధము సాధ్యము ననఁగ నిరువిధంబులచే సి
ద్ధము నానగు సహజము సా, ధ్యము నా లాక్షణిక మంజనాద్రినిశాంతా.

గీ. అట్టిఖండుపు లోకఁ బ్రొక్కఁ దర్ధమనఁగఁ
బూర్ణమన రెండు దెఱఁగులఁ బోలు చుండ్రు
వర్గములఁదొలిమూఁడవవర్ణములకు
దాపటన బొట్టు వికృతిని దనరు శౌరి. ౧౧

గీ. సిద్ధసాధ్యవిభేదసంసిద్ధము లగు,నర్ధబిందులు నుడితొలిహ్రస్వమునకుఁ
గలుగ వొక్కెడ మును వ్రాయి పొలిసెనేని, నెలయు నందర్ధబిందువు నీలవర్ణ.

గీ. అఁట యను కిలార్థశబ్దంబునం దిఁక నిఁగ, నను నితఃపరార్థములగు నట్టిపదము
లందుఁ దొలికుఱుచకుమీఁద నర్ధబిందు, వార్యసన్నుత మండ్రు దేవాదిదేవ.

గీ. హ్రస్వమునకుఁ బరంబగు నట్టిఖండ,మునకుఁ బూర్ణంబునగు దీర్ఘమునకు మీఁదఁ
గలుగు నేనియు బిందువు ఖండమయుని, దెలుఁగఁదగు వంజనాభామిభృన్నిశాంత.

క. పరికింతు రార్యు లిరువగ, యరలవవర్ణములు లఘువులలఘువులును నా
దొరకొను లాఁతులు పెఱవ్యా,కరణంబుల నిందు రేఫ క్రాలు నిరువఁగఁగా.

గీ. యశ్రుతియకారమును బ్రథమాంతమునకుఁ
బయిపకారమునకు వచ్చు వత్వము నిట
లఘువు లండ్రు మనీషులు లాఁతి యవల
లఘువు లట, డ్రు శేషశైలాధివాస. ౧౬

గీ. రలడలకు బహువచనపరంబులకును,వచ్చుడుళవర్ణ మలఘువుపరములఘువు
రార్ణభేదంబు తత్కృతినరయువలయు, నయినఁ గొండొక దెలిపెద నబ్జనాభ.

గీ. ప్రథమభాషను బ్రాకృతభాషయందు,శకట రేఫంబు లేమిఁ దత్సమములందుఁ
దద్భవములందు నెందును దడ్ అవర్ణ,మిరవుకొనదండ్రు బుధులహిధరనిశాంత.

గీ. రాలకు వర్ణక మొకఁడు దక్కువగ వఱలు, ప్రకృతివికృతిసాధారణవర్ణకముల
నెనఁగునట్టి రవర్ణంబులెల్ల లఘువు,లండ్రు విబుధులు మంగామనోజ్ఞమిత్ర.

గీ. సంఖ్యఁ దెలుపునట్టి శబ్దంబులకు మహ,దర్థమందు వచ్చునట్టి ప్రత్య
యములరాలు లఘువు లగు నిద్ద అనుశబ్ద,మందు రేఫ ద్రిక్క నహిధరేశ.

గీ. క్రియలతుదలనున్న యిరువర్ణకంబులు, వారు వీరు మీరు తారులోను
గాఁ గలట్టినుడులఁ గలుగు రేఫంబులు, లఘువు లిందిరాకళత్ర శౌరి. ౨౨

గీ. అం గాగపస్థదా రార్థపరతను,ల్వర్థ కాదివర్ణ కాన్వితములు
యుష్మదర్థమగుచు నొక్కొ రువర్ణంబు,పరఁగు లఘువు లగుచు ధరనిశాంత.

గీ. ధాతుశబ్దములకుఁ దనరు నాదేశంబు,లందు రాలు లఘువు లండ్రు బుధులు
కతినశిక్రియార్థభాజులౌ నాదేశ,ములను లఘువుగాదు జలజనేత్ర. ౨౩

గీ. కాలు కొమ్ముకు టీకం బనఁగాఁ దనర్చు, వర్ణకములందు గుణితనా వఱలుదాన
వందలెండ తెండలుకొండలుందొ యనఁగఁ, గానుపడునవి యలఘువుల్ కంజనేత్ర.

క. ఆదిగతయవర్ణము భూ, తాదిద్యోతియగు నట్టియత్వంబును నిం
దేదంతము గొందఱు బుధు, లాదియకారంబు గలుగ దండ్రు రమేశా. ౨౫

గీ. బృహతిడోలావిభూషణాభిఖ్యలందుఁ, గలుగు మధ్యయత్వంబు ద్రిక్షంగ నెందు
గలుగ నేరదు మధ్యయకారమునకు, వాదివక్రంబు శేషధరాధివాస. ౨౬

గీ. ఉత్వయుక్త మోత్వయుక్తంబు నుడితొలి, వత్వమునకుఁ గానఁబడవు వోఢృ
ముఖ్యశబ్దములను బొలుచుఁ గొన్నింటఁ ద, త్సమములందు శేషధరనివాస.

గీ. అచ్చుమీఁదనున్న యచ్చుయశ్రుతియగు, నద్దిలఘుయకారమండ్రు బుధులు
లఘ్వలఘువులయిన లాఁతులు వైధ్మ్య, మొదఁ బెపుకు రేఫ లొంకు శౌరి.

క. ద్వివిధము లగు రేఫములకుఁ, దవులు మిగుల దోషముగుటఁ దలఁపక యెవ్వం
డుపదించుఁ గలియ నట్టిఁడ, భువి దుష్టుఁ డియంద్రు బుధులు భూభృన్నిలయా.

గీ. ప్రాతిపదికంబు నామంబు ప్రత్యయంబు, వర్ణకంబు ధాతువు క్రియ స్వరము లెల్లఁ
బ్రాణములు పదపడి యేజ్ఞవక్రమౌచ్చు, వక్రతమము నానగు రమాప్రాణనాథ.

గీ. అత్వ మాత్వ ముత్వం బూత్వ మొత్వ మోత్వ
మాత్వ మెనసిన చజలు దంత్యములు పెఱలు
తాలుజము లగుఁ దొలియచ్చు దార్ఘ్యనంగ
బహుళముగఁ బూర్వవృత్తంబు వదయు శౌరి. ౩౧

గీ. అగు ననుస్వార బిందువు వ్యంజనంబు, లన్ని ప్రాణులు కచటతపాక్షరంబు
లాటుపషసము లగజడదబాక్షరంబు, లాటు సరళంబు లంజనాహార్యగేహ.

గీ. వెలయు స్థిరములనఁగ వింత లిర్వదినాల్గు, వార్ణమునకుద్రుతనమాఖ్య యొప్పుఁ
బడయు బుత్వ 'మిట రివత్వము' ప్రాసాది, కములబహుళముగను గాంచు శౌరి.

క. గలలగములలో లిహవసం, జ్ఞలఁ జొప్పడు హనలు సూర్యసంజ్ఞానంబుల్
నలనగవలథరతలు ఛా,సిలు నింద్రాఖ్యంబు లగుచు క్షితిభృన్నిలయా.

క. ద్విలఘునుఃఖ వర్ణపంచక, ములు గము ఖాక్షరచతుష్కములు చంద్రాఖ్యం
బులు మగము ద్రిక్షఁగా నగుఁ, గలశపయోరాశికన్యకాహృదయేశా. ౩౪

గీ. పాదమందు మొదలివర్ణంబు వళి యయ్యె, నవలి వ్రాయి ప్రాస మనఁగ నొప్పుఁ
బ్రాస మొక్కఁ డన్ని పాదంబులను వళి, స్వస్వపాదనియతి వఱలు శౌరి. ౩౬

క. వళియోగ్యస్థానంబుల, వళిమిత్రము లనుకఁ జెల్లుఁ బ్రాసస్థానం
బుల మఱొకటనొకఁడు నొక్కట, నిలుపం దగుఁ దత్సఖంబు నీరదవర్ణా. ౩౭

క. అత్వము వృద్ధియు మిత్రము, లుత్వము గళ మొత్వ మౌత్వ మొందు నఖత్వం
బత్వ మవశిష్టములు మి, త్రత్వము వాదించు శేషధరవరనిలయా. ౩౮

గీ. హాయుల నత్వవద్భావంబు నందు నెపుడుఁ
దద్వ్యతవ్యంజనములు ఋత్వంబుఁ గూడు
వ్యంజనములు ననత్వవద్భావ మొందు
వలసినప్పుడు వళివిధి వార్ధిశయన. ౩౯

గీ. వక్రమునకు నకారంబు పరముగాఁగ, బూర్వపరముల నాదేశముగ నెనంగు
వక్రమునకు నత్వము మిత్రభావమందు, నబ్దనిభగాత్ర దురితతమోబ్జమిత్ర.

గీ. అత్వమున కేమ్చు పరముగా నంతమునకు, నాదికిని నెలకొని యొకునట్టి వృద్ధి
వక్రవద్భావమును వికల్పంబుగాఁగ, గాంచు నంజనాహార్య నికాయ్యశౌరి.

గీ. నిజుదయుక్త పరము నెఱసున్నగలది వి, సర్జనీయయుతము స్వరము లేని
హల్లుకంటెఁ బూర్వమందున్న యది యును, గురువులాఁ తిలఘువు పరమపురుష.

గీ. వికృతిపదచరమార్ణంబు ద్విత్వయుక్త, వర్ణముకతంబునను గురుత్వంబు గాంచు
నద్రుచుమిశ్రుచు నా మొదలగునట్టిశబ్ద, ములగురుత్వ మాదికి లేదు జలజనయన.

గీ. గణముగాఁగ మూఁడచ్చులు గలుగునట్టి
యుతురవ్యూహమందు రయ్యాది మయురన
తజభనాహ్వయంబుల నష్టధావిభక్త
మగుచు నొప్పారునం ద్రంజనాద్రిగేహ. ౪౪

గీ. అవ్యయములు సుప్తిబంతముల్ క్త్వాతుమున్నంతములును గలుగ నవికృతంబు
లనుకరణమునంకు నగును వాక్యంబును, బరమపురుష వృషభధరనివాస

గీ. అనుకరణవిహీనమయ్యున నంకీర్ణ, వాక్యమిందుఁ గూర్పవచ్చునండ్రు
కొందరార్యులిట్లు గూర్పనౌ నవికృతి, పదము నత్త్వయుక్తివలన శౌరి. ౪౬

క. వలసినచోఁ గదద్రుతములు, దలసూవనిపదచులెల్లఁ దగుఁ గళలన లాఁ
తులు దనరు ద్రుతప్రకృతిక, ములఁ నామాగామనోజ్ఞపూమసువేషా. ౪౭

సీ. బహువచన క్రియాపదములు మధ్యమపురుష క్రియాపదములును జాది
వర్ణకాంత క్రియాపదములు రొుక్షష్ఠీవిభక్తియుఁ బ్రథమావిభక్తి
కర్తృప్రవచనీయకంబులు కయిపట్టి యనువిభక్తులు కించిదర్థకములు
నంతాపచిత్రప్రశంసాయుదాతదాకర్హ్యాధునార్థప్రకాశకములు
కిలకిమీవతూష్ణీక్త్వార్థములు మొదలగు, నట్టిశబ్దంబులెల్లఁ గళాహ్వయంబు
లవ్యములుద్రుతప్రకృతులటండ్రు బుధులు, విమలకరుణారసావేశ వేంకటేశ. ౪౮

(ఇంతవఱకే లభించినది - ఎవ్వరియొద్దనేనున్నఁ బంపినచో నంతయుఁ
జేర్చి ముద్రించెదము. స. అ.)

ఊరుభంగము.

—:పిలకా గణపతిగారు. విజయనగరము.:—

ఇది యొకప్రాచీననాటకము. సంస్కృతనాటకకవులందఱికంటెను ప్రాచీనుఁడని యెంచఁబడుచున్న భాసమహాకవి యీకృతికిఁ గర్త. ఈతఁడు క్రీ. పూ. నాలుగవశతాబ్దిలోనివాఁడని భాసనాటకచక్రోద్ధారకు లగు త. గణపతిశాస్త్రిగారు నిర్ణయించిరి. భాసకృతి యగు 'ప్రతిజ్ఞాయౌగంధరాయణ' మందలి కథాసంవిధానమును క్రీస్తుశకప్రారంభమున కొకశతాబ్దము పూర్వమున నున్న భామహుఁడు విమర్శించుటచేతను నీతనినాటకములలోని ప్రయోగము లపాణినీయములు వార్షకములు నగుటచేతను, నీతని ప్రతిజ్ఞాయౌగంధరాయణమందలి యొకశ్లోకమును క్రీ. పూ. నాలుగవశతాబ్దమున నున్నచాణక్యుఁడు తనయర్థశాస్త్రమున లిఖించుటచేతను, నీమహాకవి క్రీ. పూ. నాలుగవశతాబ్దములోనివాఁ డయియుండవచ్చు నని త. గణపతిశాస్త్రిగారు వ్రాసిరి.

భాసమహాకవి 13 నాటకములను వ్రాసెను. వానిలో నీయూరుభంగ మొకటి. ఇది యేకాంకనాటకము. భీమదుర్యోధనులయుద్ధమును భీముఁడు దుర్యోధనునియూరుభంగ మొనర్చుటయు నిందలి వస్తువు. ఇది దుఃఖాంతనాటకము. ఈనాటక మిట్లంత మగుచున్నది. దీనిని బట్టి పాఠకు లిది దుఃఖాంత మగునో కాదో నిర్ణయింపఁగలరు.

రాజా—(దుర్యోధనుఁడు)—పరిత్యజన్తి మే ప్రాణాః ఇమేఽత్రభవన్త శ్శన్తనుప్రభృతయో మే పితృప్రపితామహాః। ఏతత్కర్ణ మగ్రతః కృత్వా సముత్థితం భ్రాతృశతమ్। అయ మప్యైరావతశిరోఽవసక్తః కాకపక్షధరః క్రుద్ధోఽభిభావతే మా మభిమన్యుః। ఇమా ఊర్వశ్యాదయోఽప్సరసో మామభిగతాః ఇమే మూర్తిమంతో మహార్ణవాః। ఏతా గఙ్గాప్రభృతయో మహానద్యః। ఏష సహస్రహంసప్రయుక్తో మాం నేతుం వీరవాహీవిమానః కాలేన ప్రేషితః అయమయ మాగచ్ఛామి (స్వర్గం గతః)

ధృతరాష్ట్రః—యా మ్యేష సజ్జనధనాని తపోవనాని
పుత్రప్రణాశవిఫలం హి ధిగస్తు రాజ్యమ్.

అశ్వత్థామా—యాతోఽద్య సౌప్తికవధోద్యతబాణపాణిః ద్రౌణిం పాతునో నరపతిః శమితారిపక్షః। "దీనినిబట్టి యిది దుఃఖాంతనాటక మని చెప్పకతప్పదు.

ఇట్టివిలక్షణ మగుదుఃఖాంతనాటకము సంస్కృతములోని కెట్లు వచ్చినదో యూహింప శక్యము గాకున్నది. ఈనాటకమునకుఁ టీక వ్రాయుచు టి॥ గణపతిశాస్త్రిగారు పీఠికలో "ఊరుభంగే దుఃఖాంతత్వం విశేషః" అని వ్రాసిరి. దీనినిబట్టి యాయనకూడ దీనిని దుఃఖాన్త మనియే నమ్మెను. కాని పైవిషయ మేమియుఁ జర్చింపలేదు. కారణము తెలియదు. ఈవిషయమును బండితాగ్రగణ్యులు చర్చించి సత్యమును వెల్లడింతురుగాక !

ఈనాటకమును గొన్నితావుల వేణీసంహారకర్త యగుభట్టనారాయణుఁ డనుకరించిన ట్లగపడుచున్నది. వేణీసంహారమందలి దుర్యోధనుని స్వభావమును, నూరుభంగమందలి దుర్యోధనుని స్వభావమును నొక్కపోలిక నున్నవి. మఱియు నూరుభంగమందలి—

"భీష్మద్రోణతటాం జయద్రథజలాం గాంధారరాజహ్రదాం
కర్ణద్రౌణికృపోర్మినక్రమకరాం దుర్యోధనస్రోతసమ్
తీర్ణః శత్రునదీం శరానసికతాం యేన ప్లవేనార్జునః
శత్రూణాం తరణేషు వః సభగవా నస్తు ప్లవః కేశవః"

అను నీశ్లోకమును,

"ప్రతిజ్ఞావసితే భీమే గతే భ్రాతృశతే దివమ్,
మయిచైవం గతే రామ విగ్రహః కింకరిష్యతి"

అను నీశ్లోకమును భట్టనారాయణుఁడు వేణీసంహారమున,

"తీర్ణే భీష్మమహోదధౌ కథమపి ద్రోణానలే నిర్వృతే
కర్ణాశీవిషభోగిని ప్రశమితే శల్యేచ యాతే దివమ్
భీమేనప్రియసాహసేన రభసా త్స్వల్పావశేషేజయే
సర్వే జీవితసంశయం వయమమీ వాచా సమారోపితాః"

అను నీశ్లోకమునను,

"హతే భీష్మే గతే ద్రోణే కర్ణే చ వినిపాతితే
ఆశా బలవతీ రాజన్ శల్యో జేష్యతి పాండవాన్"

అనునీశ్లోకమునను గ్రమముగా ననుకరించిన ట్లగపడుచున్నది.

ఈమహాకవి కవిత్వము మృదుమధురమై యుండును. వికటాన్వయములు గాని కటుపదములు గాని యిం దగపడవు. ఈతని పాత్రపోషణసామర్థ్యము నిరుపమానము.

మొదట విష్కంభకమున ముగ్వురు యుద్ధభటులు ప్రవేశించి యుద్ధ వర్ణన మొనరింతురు. అం దొకభటుఁడు—

"శ్లో. వీర్యాలయో వివిధరత్నవిచిత్రమాళి
ర్యశ్చోఽభిమానవినయద్యుతిసాహసైశ్చ,
వాక్యం వద త్యవహాస న్నతుభీమ, దీనం
వీరో నిహ న్తి సమరేషు భయం త్యజేతి"

అని దుర్యోధనుని వర్ణించును. దీనిని బట్టి దుర్యోధనుని ధార్మికత్వమును వీర్యాతిశయమును మనకు స్పష్టమగుచున్నవి మఱియు దుర్యోధనుఁడు భగ్నోరుభాగుఁడై—

"పూర్వం నజానామి గదాభిఘాతరుజా మిదానీంతు సమర్థయామి
య స్మైవ్రకాశీకృతమూర్ధజాని రణం ప్రవిష్టాన్యవరోధనాని"

అని చెప్పును. దీనినిబట్టి యాతఁ డభిమాని యని మన మూహింప వచ్చును. మఱియుఁ దనభార్య తన్నుంజూచి విలపించుచుండ నామెతో—

శ్లో. భిన్నా మే భ్రుకుటీ గదానిపతితై ర్వ్యాయుద్ధకాలోత్థితై
ర్వతు స్యుత్పతితైః ప్రహారరుధిరై ర్హారావకాశోవృతః
పశ్యే మా వ్రణకాంచనాంగదధరౌ పర్యాప్తశోభౌ భుజౌ
భర్తా తేనపరాఙ్ముఖో యుధి హతః కిం క్షత్రియే రోదిషి"

అని చెప్పును. దీనినిబట్టి యాతనియభిమానిత్వము కవిచే సంపూర్ణముగఁ బోషింపఁబడిన దని మన మనుకొనవచ్చును. అశ్వత్థామ యాతనితోఁ బాండవులం జంపెదనని చెప్పును, దుర్యోధనుఁడు వలదనును. అప్పుడశ్వత్థామ—

"సంయుగే పాండుపుత్రాణాం గదాపాతకచగ్రహే
సమమూరుద్వయే నాద్య దర్పోఽపి భవతోహృతః?"

అని ప్రశ్నించును. అప్పుడు దుర్యోధనుఁడు—

మా మైవం, మానశరీరా రాజానః, మానార్థమేవ మయానిగ్రహో గృహీతః"

అని ప్రత్యుత్తరమిచ్చును. పూర్వోక్తవాక్యముచే నాతనియున్నతభావ మెట్లు కవి సువ్యక్తము చేసినాఁడో తెలియఁగలదు.

ఈకవి రసపోషణమునను గథాసంధానమందును మిక్కిలి నేర్పరి. దుర్యోధనునిఁ జూచుటకు రాణులును బుత్రుఁ డగుదుర్జయుఁడును రణరంగమున కు వత్తురు. అప్పుడు వారిరువురిసంభాషణ మీ క్రిందివిధముగ నుండును.

రాజా—పుత్ర, కిమర్థమాగతః?

దుర్జయః—తుమం చిరయసి త్తి(త్వం చిరయసీతి.)

రాజా—అహో, అస్యామవస్థాయాం పుత్రస్నేహో మాం దహతి.

దుర్జయః—అహంపి ఖు దే అంకే ఉవవిశామి (అహమపి ఖలు తేంకే ఉపవిశామి.) (అంక మారోహతి)

రాజా—(నివార్య) దుర్జయ, దుర్జయ, భోఃకష్టం—

"హృదయప్రీతిజననో యోమే నేత్రోత్సవః పురా
సోయం కాలవిపర్యాసా చ్చంద్రో వహ్నిత్వ మాగతః.

దుర్జయః—అంకే ఉపవేశనం కిం నిమిత్తం వారయసి?

రాజా—త్యక్త్వా పరిచితం వత్స యత్ర తత్ర త్వయాస్యతాం
అద్యప్రభృతి నాస్తీదం పూర్వభుక్తం తవాసనమ్.

దుర్జయః—కుత్ర ను ఖలు మహారాజో గమిష్యతి.

రాజా—భ్రాతృశత మనుగచ్ఛామి.

దుర్జయః—మామపి తత్రనయ.

రాజా—గచ్ఛ వృకోదరం బ్రూహి

ఇటఁ గవి బాలుని మాఢ్యమును దుర్యోధనుని యవస్థను జాల సుందరముగాఁ జిత్రించెను.

ఈకవి సామర్థ్యమును బ్రకటించునట్టి సందర్భము లింకను గొన్నిగలవు. వాని నిట విస్తరభీతిచే విడుచుచున్నాను.

ఈనాటకమున నచ్చటచ్చటఁ గొన్ని పునరుక్తములు గలవు—

"వీతద్రణాహతగజాశ్వనరేన్ద్రయోధం
సంకీర్ణలేఖ్య మివ చిత్రపటం ప్రవిద్ధమ్
యుద్ధే వృకోదరసుయోధనయోః ప్రవృత్తే
యోధా నరేన్ద్రనిధనైకగృహం ప్రవిష్టాః.

అను నీశ్లోకమందలి "సంకీర్ణలేఖ్య మివ చిత్రపటం" అనువాక్యము కవి మాటల రెండు మూఁడుమా రుపయోగించెను. అశ్లోకముల నిట విస్తరభీతిచే విడుచుచున్నాను. మఱియు

"హృతంమే భీమసేనేన గదాపాతకచగ్రహే,
సమ మూరుద్వయే నాద్య గురోః పాదాభివందనమ్".

అను నీశ్లోకమందలి "హృతం మే భీమసేనేన గదాపాతకచగ్రహే" అనువాక్యము ను మఱియొకచోఁ బునరుక్త మొనరించెను.

ఇట్లచ్చటచ్చట నల్పమైన దోషము లున్నను నీకవికవిత చాల సొంపు గానుండును. మచ్చునకు రెండు శ్లోకముల నుదాహరించి యింతటితో విరమించెదను.

"మాల్యై ర్ధ్వజాగ్రపతితైః కృతముండమాలం
రక్తైకసాయకధరం రథినం విపన్నమ్-
జామాతరం ప్రవహణాదివ బంధునార్యో
హృష్టాః శివారథముఖాదవతారయంతి.

"ఉద్యత్ప్రాంజలయో రథద్విపగతా శ్చాపద్వితీయైః కరై
ర్యస్యైకాదశవాహినీనృపతయ స్తిష్ఠన్తి వాక్యోన్ముఖాః
భీష్మో రామశరావలీఢకవచ స్తాతశ్చ యోద్ధారణే
వ్యక్తం నిర్జితఏవ సోప్యతిరథః కాలేన దుర్యోధనః"

నైషధరచనాతత్వము.

— (ఇవటూరి సుందయ్యగారు — అయిలాపురము) —

శ్రీమత్పరమేశ్వర లీలావిలాసజనితం బగు నీసకలచరాచర భూతకోటియందును మానవజన్మము దుర్లభము. ఆహారాదిధర్మములందు మానవుఁడు పశుతుల్యుఁడే యైనను వానికి యుక్తాయుక్తవివేకద మగుబుద్ధి యొం డధికము. ఆబుద్ధిని వినియోగించుకొని మానవుఁ డీజన్మముందే జన్మరాహిత్యము కలిగించుకొనవలసియున్నది దానికి జ్ఞాన మావశ్యకము. అజ్ఞానము రెండు తెఱఁగులు. ఐహికము, నాముష్మికము. అన్యోన్యవిరుద్ధవస్తువులతో నిండియున్న యీదృశ్య మాతనికి వెలుఁగు కలిగించినది దీనియాథార్థ్యమునే గ్రహింపలేనిచో దీని కాధార మగు తేజోరూపము నాతఁ డెట్లు తెలిసికొనఁగలఁడు? ఈద్వివిధజ్ఞానమునకు నుపదేశమే శరణము. అట్టి జ్ఞానోపదేశమునకు భగవంతుఁడు వేదముల నేర్పఱచి గురురూపమున నవతరించి యుపదేశ మొనరించినాఁడు. కాలవైపరీత్యముచే మానవునకు విషయలోలుపత్వ మధిక మైనది. భగవదంశాసంభూతు లగునుపదేష్ట లాయవతారములఁ జాలించినారు. వేదోపదేశము మానవునకు భయజనక మైనది. అంగరూపమున శాస్త్రము లుత్పన్నము లైనవి. పురాణరూపమున బోధ ప్రారంభ మైనది. మనుష్యమానస మాయుపదేశమును లక్ష్యపెట్టలేదు. విషయభోగలీలావిలాసాభిలాష మెం డైనది. అంగనాజనవిలాసాలాపలీలాసముప్రాదుర్భావము లగుకావ్యాలాపముల మూలముననే యుపదేశ మొసర్పవలసిన యవసరము తటస్థించినది. విద్యానాథుఁడీయంశమునే యీ క్రిందిశ్లోకమున సూచించినాఁడు.

శ్లో. యద్వేదా త్ప్రభుసమ్మితా దధిగతం శబ్దప్రధానా చ్చిరం
యచ్చార్థప్రవణా త్పురాణవచనా దిష్టం సుహృత్సమ్మితా
త్కాంతాసమ్మితయా యయా సరసతా మాపాద్య కావ్యశ్రియా
కర్తవ్యే కుతుకీ బుధో విరచిత స్తస్యై స్పృహాం కుర్మహే॥ దీనికిఁ దెలుఁగు.

శా. వేదంబుల్ నృపశాసనంబులు సుహృద్విజ్ఞాపనంబుల్ పురా
ణాదిగ్రంథము లంగనాజనవిలాసాలాపలీలాసము
త్ప్రాదుర్భావము లౌర కావ్యములు కర్తవ్యోపదేశక్రియా
వాదప్రక్రియ నెన్నఁ గావ్యమహిమల్ వర్ణింపఁగా శక్యమే. భట్టుమూర్తి.

అల్పబుద్ధులకుఁ జతుర్వర్గఫలప్రాప్తి కావ్యములమూలమునఁ దక్క వేఱొంట దుర్లభమైనది.

శ్లో. చతుర్వర్గఫలప్రాప్తి స్సుఖా దల్పధియా మపి
కావ్యాదేవ యతస్తేన తత్స్వరూపం నిరూప్యతే.
వేదశాస్త్రేభ్యో నీరసతయా దుఃఖాదేవ పరిణతబుద్ధీనా మేవ జాయతే
పరమానందసందోహతయా సుఖాదేవ సుకుమారబుద్ధీనా మపి పునః కా
వ్యాదేవ ఇత్యాది-

సదుపదేశ మొనర్చి మానవమానసము నావరించుకొని యున్నతమస్సును నివర్తింపఁ జేయుటకు, రోగికి రోగనివారణమునకై యీవలసిన కటుకౌషధమును సితశర్కరానుపాన మొనర్చి ప్రయోగించునట్లు లలితసుకుమారభావోపేతరసపుష్టములగు కావ్యాలాపములమూలమున వేదశాస్త్రములం దున్న ధర్మముల బోధింపనెంచి యనేకవిధప్రపంచవ్యాపేంద్రజాలవిధిసాధకపింఛికారూపసర్గక్రియాదక్షుం డగుచు భోజసూతి వాల్మీకిముఖమున ఛందోరూపయగుభారతిని నిర్గమింపఁ జేసినాఁడు. తదాధారమున నాతఁడు కావ్యకల్పన మొనర్చి ధర్మబోధన మొనరించినాఁడు. వ్యాసుఁడును వాల్మీకి ననుసరించి తనకావ్యమున వాల్మీకికంటె విశేషముగఁ జతుర్వర్గఫల సాధనధర్మములను జొన్పి భారతమును రచించినాఁడు. అయ్యది మానవచిత్తాకర్షకమును, విషయోపభోగలీలావిలాసభాసురమును గాకుండుటయు, విస్తృత మగుట యుఁ జూచి కాళిదాసాదిమహాకవు లెందఱో కేవల కాంతాసమ్మితము లగుకావ్యముల నెన్నిటినో రచించి ధర్మోపదేశ మొనర్పఁజూచిరి. ఒకరిని జూచి యొకరు కావ్యముల రచింపఁబూనిరి. అందుఁ గొన్ని కేవలశబ్దచిత్రప్రధానమాత్రములు రసహీనములు ధర్మవిహీనములు కాఁజొచ్చెను. "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" అని పెద్దలాక్రోశ మొనర్పఁదొడఁగిరి.

పిమ్మట సూత్రప్రాయముగ నున్న కావ్యలక్షణములను జర్చింప సాగిరి. కావ్యమునకును స్వరూప మిట్లు చెప్పఁబడినది. "శబ్దార్థౌ శరీరం, రసాదిశ్చాత్మా, గుణాః శౌర్యాదివత్, దోషాః కాణత్వాదివత్, రీతయో అవయవసంస్థానవిశేషవత్, అలంకారాః కటకకుండలాదివత్"—ఇత్యాది కావ్యస్వరూపనిర్ణయ మైనపిమ్మట వానియుత్తమమధ్యమాధమత్వములు గూడ నేర్పడినవి. ధ్వనిప్రధాన మైనదే యుత్తమకావ్యముగా నిర్ణయింపఁబడినది. కావ్యమున కాత్మ

రూప మైనరసముపై విమర్శ ప్రారంభ మైనది. భావవిశేషాదులచే నేర్పడు కావ్యరస మానందసందోహజనక మగుటచే నావిషయము మనమం దుంచుకొని కవు లెందఱో యలంకారశాస్త్రానుసారముగ సరసవ్యంజకభావోపేతముగ “పరివర్ధతే విజ్ఞానం సంభావ్యతే యశో విసర్పంతి గుణాః । శ్రూయతే సుపురుషచరితం కిం తద్యేన నహరంతి కావ్యాలాపాః” అను న్యాయ్యము ననుసరించి మహాపురుషచరిత్రాత్మకముగఁ గావ్యనిర్మాణ మొనర్చిరి.

పవిత్రవాహినీతీరముల నాశ్రమముల నిర్మించుకొని నిసర్గమనోజ్ఞము లగుతపోవనసీమలఁ దపోనిష్ఠాగరిష్ఠులై నిత్యాగ్నిహోత్రసత్కర్మకలాపులై సకలకలాపరిపూర్ణులై నివసించుచుఁ దమజ్ఞానతేజఃప్రకాశమున శిష్యగణములం దరింపఁజేయు మహర్షిసత్తములతోడను, పారలౌకికసుఖాభిలాషులై ధర్మబద్ధులై పుణ్యశ్లోకులై న్యాయపరిపాలన మొనర్చు రాజర్షిసత్తములతోడను విరాజిల్లు తపోయుగము కాలగర్భమున నిమగ్నమైనది. పుణ్యాశ్రమసౌభాగ్యము కంటెఁ బట్టణసౌభాగ్యమే శోభావహ మనుకొనుకాల మేర్పడినది. సౌధములు, ఉద్యానములు, స్వర్ణాభరణములు, చీనిచీనాంబరములు కృతకపరిమళములు, మనుజుల కింపులైనవి. రానురాను నాముష్మికచింతకంటె నైహికభోగవిచార మధిక మైనది. భోగలాలసత్వముచే దేశము నిర్వీర్య మైనది. తపస్సత్యశమదమాదు లడుగంటినవి. విద్యావైశద్యము కూడ క్షీణదశకు వచ్చినది.

కావ్యములందుఁ గ్రథితముగఁ గానంబడు శాస్త్రవిషయములు తన్మూలమునను మానవహృదయమునఁ జొరలేకపోయినవి. ఈ దశయుఁ జూచి చింతామణీమంత్రసిద్ధుండు, షట్తర్కమస్తకచక్రవర్తి, ఖండనగ్రంథసగ్రంథకర్కశబుద్ధి, కవికులాదృష్టాధ్వగమనాధ్వనీనుండు, సర్వజ్ఞుండు, శ్రీహీరకులకలశాబ్ధిశిశిరకరుఁడు నగుభట్టహర్షుండు ప్రౌఢవాక్పాటవమున నాలంకారికశాసన మతిక్రమింపకుండఁ బురాతనపుణ్యశ్లోకరాజర్షి చరిత్రాత్మకంబుగఁ గీర్త్యాది లాభజనకంబుగఁ జతుర్వర్గఫలప్రాప్తిహేతుభూతంబుగ, “సంసారవిషవృక్షస్య ద్వేఫలే, అమృతోపమే, కావ్యామృతరసాస్వాదః, సల్లాప స్సజ్జనై స్సహ” అను న్యాయానుసారమున సంసారబాధానివారకమును సజ్జనసల్లాపమనోహరంబును నగునట్లుగ నామస్మరణమాత్రఁ గలికల్మషహరం బగు నలమహారాజదివ్యచరిత్రంబు నైషధం బనుపేర మానసోల్లాసికరసభాసురం బగుమహాకావ్యముగ నిర్మించినాఁడు. ఈకావ్య మీతఁడు రచించుటలో శాస్త్రవిషయము నుపదేశించుటనే ముఖ్యోద్దేశ మైన ట్లీక్రిందిశ్లోకముల సూచించినాఁడు.

శ్లో. అధీతిబోధాచరణప్రచారణై ర్దశాశ్చతస్రః ప్రణయ న్నుపాధిభిః
చతుర్దశత్వం కృతవాన్ కుతస్స్వయం నవేద్మివిద్యాసు చతుర్దశత్వమ్
రేఖాభిరాస్యే గణనాదివాస్య ద్వాత్రింశతాదంతమయీభి రంతః
చతుర్దశాష్టాదశ వాత్రవిద్యా ద్వేధాపి సంతీతి శశంస వేధాః.

ఇందుఁ బదునాల్గుగా నెన్నఁబడు విద్యలంకున్నవిషయము దాను గూర్చిఁ దలఁచినట్లును, నాయావిద్యల నధీతిబోధాచరణప్రచారణసామర్థ్య మీకావ్యపఠనమునూలమునఁ బాఠకునికిఁ గలుగవచ్చునవియు సూచించుటయే గాక "అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణం ధర్మ శాస్త్రంచ విద్యా హ్యేతా శ్చతుర్దశ। ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వశ్చే త్యనుక్రమాత్" అని చెప్పఁబడు 18 విద్యలందేగాక యితిహాసాది చతుష్షష్టిగా నేర్పడిన కళలంకుఁ గూడఁ బ్రావీణ్యము పాఠకుని కలవడఁగల దనునంశముకూడ సూచించినాఁడు. అతఁడు చూపించిన శాస్త్రవిషయములు.

శ్లో. అజస్ర మభ్యాస ముపేయుషా సమం ముదైవ దేవః కవినా బుధేనచ
దధౌ పటీయా న్సమయ న్నయన్నయం దినేశ్వర శ్రీ రుదయం దినేదినే.

ఇందు జ్యోతిశ్శాస్త్రవిషయము సూచితము.

శ్లో. పరిఖావలయచ్ఛలేన యా నపరేషాం గ్రహణస్య గోచరా
ఫణిభాషితభాష్యఫక్కికా విషమా కుండలనా మవాపితా

శ్లో. క్రియేతచే త్సాధు విభక్తిచింతా వ్యక్తి స్తదా సా ప్రథమాభిధేయా
యాస్వౌజసాం సాధయితుం విలాసై స్తావత్క్షమా నామపదం బహుస్యాత్.

ఇందు వ్యాకరణశాస్త్రవిషయము సూచితము.

శ్లో. స్వర్గాపగాహేమమృణాలినీనాం నాళామృణాలాగ్రభుజోభజామః...
యశో యదస్యా జని సంయుగేషు కండూలభావం భజతా భుజేన...
కలశే నిజహేతుదండజః కిము చక్రభ్రమకారితాగుణః
సతదుచ్చకుచౌ భవ న్ప్రభా ఝరచక్రభ్రమ మాతనోతియత్"—

తర్కమిందు సూచితము.

అన్యోన్యసంగమవశాదధునా విభాతాం తస్యాపి తేపి మనసీ వికసద్విలాసే..
అధోవిధానా త్కమలప్రవాళ యో.........
పతులా విషయే తవాకృతి ర్నవచో వర్త్మని తే సుశీలతా...

ఇందు సాముద్రికము సూచితము.

శ్లో. కలాకనిహ్నోతు మయేతి తత్ప్రియా మయం బభాషే యదళీకవీక్షితామ్
సమాజయే వాలపితాసు వైణికై ర్ముమూర్ఛయత్పంచమమూర్ఛనాస్వపి
ఇందు సంగీతశాస్త్రవిషయము సూచితము.

శ్లో. మృషావిషాదాభినయాదయం క్వచి జ్జుగోప నిశ్వాసతతిం వియోగజామ్
విలేపనస్యాధికచంద్రభాగతా విభావనాచ్చాపలలాపపాండుతామ్.
(కర్పూరస్యాతిశైత్యా త్తదాధిక్యే శరీరకృత్యం శుక్లీభవతి)
స్మారం జ్వరం ఘోర మపత్రపిష్ణోః సిద్ధాగదంకారచయే చికిత్సా
నిదానమౌనా దవిశద్విశాలా సాంక్రామికీ తస్యరుజేవలజ్జా - వైద్యవిషయము

శ్లో. ప్రియాసు బాలాసు రతిక్షమాసు చ ద్విపత్త్రితం పల్లవితంచ బిభ్రతం
స్మరార్జితం రాగమహీరుహాంకురం........ వృక్షశాస్త్రవిషయము.

శ్లో. అథాంతరే ణావటుగామినా ధ్వనా నిశీథినాథ స్సుమహా స్సహోదరైః
నిగాళగా ద్దేవమణే రివోత్థితై ర్విరాజితం కేసరకేశరశ్మిభిః - అశ్వశాస్త్రము.

ఇట్లే సమస్తశాస్త్రవిషయములను నిందుఁ జొప్పించియున్నాఁడు. గ్రంథవిస్తరభీతిచే నుదాహరింపలేదు. సాధారణముగాఁ బ్రతికావ్యమందును నేదో శాస్త్రప్రశంస యుండియే యుండును. కాని కావ్యమున నీశాస్త్రవిషయములఁ జొప్పి యుత్ప్రేక్షలతో నింపినాఁడు గాని స్వభావమనోహర మగు కావ్యసౌందర్యమును దిలకించినాఁడు కాఁడందు రేమో. శాస్త్రవిషయములఁ జెప్పుటకే యీ కావ్యమును రచింపనెంచినను స్వభావమనోహర మగువర్ణనములు భావములు లేకపోలేదు. మఱియుఁ గేవలము నుత్ప్రేక్షకొనను చెప్పినశాస్త్రవిషయ మొండున్నను నంతమాత్రముచే శాస్త్రవిషయోపదేశ మెల్ల పూర్తి కాఁగల దనుట కాఁబోలుఁ. ఒకవిషయము ధ్వనిగా నుండునట్లు చెప్పినపిమ్మట నావిషయమునకు సంబంధించిన సంగతు లన్నియుఁ దెలిసికొనక తప్పదు గదా, అందుచే నేశాస్త్రవిషయము వచ్చినప్పుడు దానిపూర్వాపరసందర్భములతో నావిషయ మంతయుఁ బాఠకుఁడు గ్రహింపఁగలఁడు. కేవలము ప్రతివిషయము విరివిగాఁ జెప్పనవసరము లేదు. కేవలశాస్త్రవిషయములఁ దెల్పుటకే కావ్యము రచించియున్నను గావ్యలక్షణములను గావ్యమునకుఁ బ్రాణభూత మగురసమును వీడియుండలేదు.

ఇఁకఁ గావ్యమునకుఁ బ్రాణభూత మైనరసము విభావాదిభావములచేఁ బోషింపఁబడునుగదా! ఆరసము శృంగారాది తొమ్మిదిభేదములతో నొప్పుచుం

డును. చతుర్వర్గములయందు సర్వప్రాణిసులభ మగుటచే తృతీయపురుషార్థమునకు హృదయంగమమైన దగుటచే శృంగారము మొదటఁ జెప్పఁబడినది. మిగిలిన వితరవర్గపోషకములు. శాంతము చతుర్థపురుషార్థసాధక మగుటచేఁ జివరఁ జెప్పఁబడినది. సర్వజనహృదయంగమ మగుటచే శృంగారరసముఁ బ్రధానముగాఁ గైకొని సమస్తపురుషార్థసాధకము లగువిషయముల నాయారసమిళితములఁ జేసి కావ్యరచన మొనర్పవలెను. మన శ్రీహర్షుఁ డట్లే చేయఁబూనినవాఁడు. శృంగారము విప్రలంభ మనియు సంభోగ మనియు రెండు తెఱఁగులు. అందు మొదటిది మరల రెండువిధములు. అయోగము, విప్రయోగము. అయోగము వివాహాత్పూర్వము (విసుకలిచేత) కలిగెడు పరస్పరప్రేమవశంగత మైనది. దీని కభిలాషాదింతాదులు లక్షణములు. మనకవి యీకావ్యమునఁ దొలుదొల్త నీయయోగశృంగారమునే కనుపఱిచినాఁడు. విభావాదులచే నేర్పడు రసమున కాలంబనము నాయకుఁడు. అట్టినాయకుఁడు ధీరోదాత్తుఁడై యుండవలెను. ఆతనిగుణములు శోభాదులు. శాస్త్రజాతములకుఁ గూడ సత్పురుషాశ్రయత్వముచేతనే యుత్కృష్టమైనలోకాదరము కలిగినది. అందుచేతఁ బ్రబంధములకు మహాపురుషవర్ణనము బంగారమునకుఁ దావి యబ్బినట్లగును. ఆచార్యదండ్యాదు లిట్లే వచించినారు. శ్లో. ఆదిరాజయశోబింబ మాదర్శం ప్రాప్య వాఙ్మయం తేషా మసన్నిధానేపి నస్వయం పశ్య నశ్యతి" భోజమహారాజును నిట్లుచెప్పినాఁడు. శ్లో. కవేరల్పాపివాగ్వృత్తి ర్విద్వత్కర్ణావతంసతి నాయకో యది వర్ణ్యేత లోకోత్తరగుణోత్తరః" అందుచేతఁ దాను రచింపఁబూనిన మహాప్రబంధమునకు శ్రీహర్షకవీంద్రుఁడు లోకోత్తరగుణోత్తరుఁ డగు నలుని నాయకునిగాఁ జేసినాఁడు. నలునియం దీమహాకవికిఁ గేవలము నీశ్వరత్వబుద్ధియే యున్నట్లు తోఁచుచున్నది.

మొదట దేవతానమస్కారరూప మంగళమును నెలకొల్పి పిమ్మటఁ బట్టణాదుల వర్ణించుట మొదలగునవి వాడుకరై యుండఁగా నీతఁ డామంగళమును నాయకవిభూతిమంగళమును జెప్పుటచేతనే నెఱవేర్చినాఁడు. ఇతఁడు తొల్త.

శ్లో. నిపీయ యస్య క్షితిరక్షిణః కథా స్తదాద్రియంతే నబుధా స్సుధా మపి...
పవిత్రమత్రాతను తే.........దిగీశబృందాంశ...............

ఇందు "క్షితిరక్షిణ, బుధ, సుధ, మహసాంమహోజ్జ్వల" ఇత్యాది శబ్దములచే నలస్మరణము విష్ణువుయొక్కయు, దేవతలయొక్కయుఁ బ్రసాదముచే

నమృతత్వము లభింపఁజేసి, కీర్తిప్రకాశముతో వర్ధిల్లఁజేయు ననియు, వ్యాపన
శీలమును, జ్ఞానస్వరూపమును, అమృతస్వరూపమును, తేజోమయమును, నగు
పరబ్రహ్మస్వరూపమును సాక్షాత్కరింపఁజేయు ననియు నైహికాముష్మికసుఖప్రా
ప్తిని సూచించినాఁడు. ఆదిగ్రంథమునకు మొదటిశ్లోకము. ఈ పశ్లోకమున స్మ
రణమాత్రముచేతనే లోకములను బవిత్రీకరించునపుడతనిచరిత్రము కావ్యరూ
పమున సేవించునపుడు సమస్తపాపములను బోఁగొట్టి నిరామయ శాశ్వతానం
దసౌఖ్యము లొసంగుటకేమి వింతయని తనయీకావ్యనిర్మాణ ఫలమునుసూచించి
నాఁడు. "ఏకో దేవో సర్వభూతేషుగూఢః...అణోరణీయాన్మహామేవతద్వా...ఏక
యేవయతో లోకాన్ విసృజామి...... పరిత్రాణాయ సాధూనాం......ఇత్యాది
సూక్తులననుసరించి ధర్మసంస్థాపన మొనర్చి లోకపాలనముచేయుటకు రాజుగాఁ
బుట్టినను నలుఁడు కామాదివికారముల వీడి దేవతారాధనాదులచే జ్ఞానమును
సంపాదించినవారికి సచ్చిదానందసంధాయకుఁ డగుపరమేశ్వరస్వరూపుఁడే యని
యుఁ బైని వ్రాసినయొకశ్లోకమునఁగూడ సూచించినాఁడు. మఱియు రాజుగా
నున్న నలుఁడు—

శ్లో. దధతో బహుశైవలక్ష్మతాం ధృతరుద్రాక్షమధువ్రతం ఖగః
నలస్య యయౌ కరం పునః సరసః కోకనదభ్రమాదివ.

బహుశైవలక్షణములు గలిగి రుద్రాక్షమాలాలంకృతము లైన యవయవ
సంస్థానవిశేషములు గలమహాశైవుఁ డని యు సూచించి యున్నాఁడు. మఱియు
శ్లో. పురోహితాత్తిక్షితతుషారపాండర......అంతఃపురాంతిస్యవిలోక్యబాలాం.
దోర్మూల మాలోక్య............నేక్షేతాక్షం ననగ్నాం స్త్రీం.........
అనువారోక్తి ననుసరించినవాఁడును, పరస్త్రీపరాఙ్ముఖుఁడును గా సూచించి
నాఁడు. రాజాసయజ్వా...దారిద్ర్యదారిద్రకణౌఘవర్షీ...అర్థినామపూషితాఖల
లోమా......తానుయజ్వమై శ్రోత్రియుల పాలుచేసిన సంపద గలయామహాను
భావుఁడు, అధ్వరాజోత్సవముగా రాజ్యమును విబుధప్రజాధీనముగానించి దేతల
నారాధించిన కర్మఠచక్రవర్తి యనియు, అర్థులకు అకు దారిద్ర్యవిదారక మగు
ద్రవిణవర్షము వర్షించుటలో నమోఘమేఘవ్రతదీక్ష వహించి, యర్థి యని
విన్నంతమాత్రమున రోమాంచము వహించెడు మహాదాత యనియు "నాభ్య
యాయి భవతేదం రోహిణీరమణవంశభవేన" ఇత్యాది, సత్యశీలుఁ డనియు,
అథారి వక్షేషు లదఁఫ్రిణా గణా శ్వేతచ్ఛయచ్ఛాయఃపోపిపల్లవే........

సంస్కృతదూతకావ్యోత్పత్తివికాసములు.

(పూర్వపత్రికావశేషము.)

—: యీ. వేఙ్కటవీరరాఘవాచార్యులుగారు. :—
[అధ్యక్షుడు-'ఆన్ధ్రగీర్వాణసాహిత్యపరిషత్తు'-విజయనగరము.]

ఈపుస్తకములోనె మొదట (మువ్వగోపాలపదములు) క్షేత్రయపదములు గలవు. దానికి మొదటఁ బదములపట్టిక యీయఁబడినది. ఇందు 184 పదములున్నవి.

కొంత సాహిత్యలక్షణము గలదు. గణలక్షణములు సాహిత్యరత్నాకరము, సాహిత్యచంద్రోదయము, అలంకారచూడామణినుండి కొన్నిశ్లోకము లిచ్చియున్నాఁడు. పంచమస్థానమందు కకారవిషమాక్షరం యేలూరి శేషయ్యయుంచి చెప్పినకవిత—

చ. మునుపాకకేల రావణుఁడు మోదమునన్ రజతాద్రి నెత్తినం
తనె హరుఁ డప్పుడే తనపదంబునఁ ద్రొక్కి మదం బడంచెఁ గా
మనమయగారి తుక్కనచివా నెలశ్రీగిరి గడ్డపాఱలం
గనలుచుఁ ద్రవ్వి సర్వమును గైకొన నీకును నాతఁ డోపఁడే.

కొన్నిపత్రములు, సంగీతరత్నాకర మని సంస్కృతముగలదు.

శ్లో. సప్తాధ్యాయాత్మకం గ్రంథం శార్ఙసూరిస్వమాతనోత్
శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గీతరసం ఫణి
అజ్ఞాతవిషయా గోపాల మురళీశబ్దశ్రవణాత్ దూరరూఢగోచరాత్। అగత్యైకరితో గావః పిబన్తి సుషిరామృతమ్। న్యాళగ్రాహికగానేన స్థితా అహి,

కార్వదండవత్ । నిర్భిద రోభగముద్ధృత్య పిబన్తిస్మ స్వరామృతమ్
అస్తిస్వస్తి గ్రహం వంశ శ్రీమత్కాశ్మీరసంభవమ్
యజ్వభిదర్శభి ధుర్యైః వేదసాగరపారగైః
తత్రాభూ ద్భాస్కరః ప్రఖ్యే భాస్కర స్తేజసాంనిధి
అలంకర్తు ర్దక్షిణాశాం యశ్చక్రే దక్షిణాయనమ్.
తస్యాభూ త్తనయః ప్రభూతవినయః శ్రీపొడ్డళః ప్రౌఢధీః
యేన శ్రీకరణప్రవృద్ధవిభవాభూవల్ల......
ఇట్లసంపూర్ణముగా నై దాకులుగలవు.

(42)గజారణ్యమాహాత్మ్యము. గ్రం. సం. 167.

ఇది యొక వచనకావ్యము. కవి పేరు తెలియదు. గ్రంథము పూర్తి గాలేదు. చిట్టచివర కవిపేరు వేసికొనియుండును. ఇదియును దక్షిణదేశప్రతియే దాక్షిణాత్యులందఱును సంస్కృతభక్తినే యధ్యాయములుగా రచించి కొన్ని యధ్యాయముల కొక్కయాశ్వాసముగాఁ దెనుఁగురీతి ననుసరించువారు. వచనము చక్కనిది. పద్మపురాణంబున మధ్యమఖండంబున ఉమామహేశ్వరసంవాదంబున నూటముప్పదిరెండవ యధ్యాయమునుండి ప్రారంభింపఁబడినది. 142 వ యధ్యాయము దాఁకఁ గలదు. కొంతశైలికై చూపుదుఁ. 139 అధ్యాయములో-

“తదనంతరంబ లోకపితామహుండైన సురజ్యేష్ఠుండు ఫాలాక్షునికిం బ్రత్యక్షంబుగావించి నమస్కరించి బహువిధంబులం గొనియాడిన భగవంతుండైన యమృతేశ్వరుండు విరించి స్తోత్రంబునకు సంతసించి కమలగర్భా నీతపంబునకు మెచ్చితి వలయువరమ్ము లొసంగెద వేఁడు మనుటయుఁ జతుర్ముఖుండు పంచముఖుం జూచి దేవా నీవేసరోవరంబున నావిర్భవించితి వానరస్ను బ్రహ్మపుష్కరిణి యనం బ్రసిద్ధిఁ గాంచవలయు బ్రహ్మపుష్కరిణి తోయంబున మునింగిన మనుజులు దురితవిముక్తులై భవదీయసాయుజ్యంబు నందవలయు- దేవా! ధ్వజారోహణంబు సేయించి నేటిమొదలు నీకు నుత్సవంబు సేయించెద నీ యుత్సవం బాచంద్రార్కంబుగాఁ బ్రతిసంవత్సరంబు నడుపవలయు, నానక్షత్రంబైనరోహిణియందు రథారూఢుండవైన నిన్ను సేవించి నీతోడంగూడ నవభృథస్నానంబు సేసిన నరులకు సాయుజ్యంబు గలుగవలయు ననిన”... అమృతేశ్వరుండు నలువవలుకు లాలించి...మాఘమాసంబున మృగశిరానక్షత్రం

బున నుత్సవంబునకు నారంభించి ఫాల్గునమాసంబున రోహిణియం దవభృథస్నానంబు...ఈయిరువదియేనుదినంబులును నాగమోక్తవిధానంబున శైవాచారసమన్వితుండవై—సేవింపు మని యానతిచ్చిన..."

దీనికిఁ బ్రారంభ మెట్లుండునో తెలియదు. ఉన్నదాని మొదటనే "అంకితంబుగా నాయొనర్పంబూనిన గజారణ్యమాహాత్మ్యంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన" యని మొదలిడినాఁడు. ఈపుస్తకము గరిమెల సుబ్రహ్మణ్యశాస్త్రిగా రిచ్చినది.

(48) ఆంధ్రరసమంజరి—గ్రం. సం. 148.

ఈగ్రంథమును పుదుక్కోట గరిమెల సుబ్రహ్మణ్యశాస్త్రిగారొసఁగినదియే. ఇందు మొదట శ్రీభానుదత్తమిశ్రవిరచిత మైనసంస్కృతరసమంజరి కలదు. అది రాక్షసనామసంవత్సర వర్ష రుతు శ్రావణబహుళత్రయోదశిస్థిరవారం-పచ్చిమిరియం ఆదిప్పయ్యగారి మనుమఁడైన వీణకుప్పణ్ణయ్యగారి కుమారుఁడు వీణసుబ్బయ్య వ్రాసినది. 20 పత్రముల గ్రంథము పూర్తిగాఁ గలదు. తరువాత నాంధ్రరసమంజరి కలదు. ఈరసమంజరి పుదుక్కోటసంస్థానప్రభు వగు తోటి రాజగోపాలభూకవిజయరఘునాథవసుమతీవిభుని సభలోని నారాయణయ్యంగారు రచించినది. సమగ్రము. ప్రారంభము-

క. శ్రీరంగస్థలవక్షః,స్ఫార శ్రీవత్సకౌస్తుభప్రభలంతమ
స్ఫూర్తులఁ గేరు స్త్రీకిన్, శ్రీరంగస్థలపతిని భజింతును భక్తిన్

ఉ. వల్లభు నుల్లమందుఁ గృతవాస యగుం దనదివ్యదేహము
త్ఫుల్లసితద్యుతి న్వెలికిఁ దోఁచె ననం దదురస్స్థలంబునం
జెల్లువడి న్నిరంతరము చేరి వసించు సరోజపాణి య
త్తల్లి యభీష్టసిద్ధి సతతంబు నెసంగ నొసంగు నెంతయున్.

క. వినతి యొనరింతు మలయ,ల్లునికి పటుచలితమకుటలుఠదమరధునీ
ఘనతరతరంగబింబిత,వనజారికలాసహస్రపల్లవగతికిన్.

క. కేవలకాంచనకటకవి,ధావిష్కృతియుతులు కాళిదాసాదికవుల్
భావింప రత్నకటకమ,హావిభవులు నన్నయాదు లాంధ్రకవీంద్రుల్......అని

వ. ఎద్దియేని యొకసరసకృతి చమత్కృతి కృతసమున్నతిగ రచియింప మతిఁ బూనియున్న సమయంబున,

సీ. కోటివంశాంభోధికుముదినీరమణుంచుకువలయానందైకగుణగణుండు...
కలితనిజధామలోధిక కాంతివిభవ, సుచరసాహససత్యవాక్రమనయాన
శీలపురుషుఁడు రాజగోపాలభూప, విజయరఘునాథవసుమతీవిభుఁడు మహిని.

మ. ప్రసరచ్ఛాత్రుని నప్పయార్యవరసత్పౌత్రుని ద్విమన్నీరద
శ్వసనస్ఫూర్తిని జియ్య వేంకటమహాచార్యాత్మజుని విశ్వవి
శ్వసనీయు న్వరగోవయోగికరుణాసంప్రాప్తసారస్వత
స్వపనాథుని ద్వయపూర్వవాక్యముఖసద్వర్ణప్రసిద్ధాహ్వయున్.

మ. ...ప్రతిభోదంచితకావ్యకల్పను భరద్వాజీయగోత్రుని జగ
న్నుతచారిత్రుని నన్నుఁ జూచి పలికెను...............

మ. సుకవీంద్రుండవు మద్గురుండవు జనస్తుత్యుండ వత్యాదరం
బకళంకాత్ముఁడ వాంధ్రసంస్కృతకవిత్వాత్యంతవిఖ్యాతుఁ డౌ
సకలోర్వీనుతరీతి నీవొక కృతిన్ సంతుష్టుఁడై చేసి వే
డుకఁ గావింపు మిల న్మదంకితము ప్రౌఢోక్తిన్ సుధీంద్రాగ్రణీ.

క. శీలితబుధమానసమధు, పాళి రసాసంగహేతువై యలరఁగ వా
క్కేళిని నీరసమంజరి, బాళిఁ బ్రకాశింపఁజేసె భానుఁడు జగతిన్.

క. ......ఆ, రసమంజరి తెలుఁగొనర్పు రసికులు పొగడన్

వ. అని రాజు పలుకఁగా నీకవి యాంధ్రీకరించెను. కృతిపతివంశావలి విశే
షముగ వర్ణించియున్నాఁడు. నాలుగాశ్వాసములు- ప్రత్యాశ్వాసాంతము
నను గద్యము, పద్యరూపమున రచించెను. చిట్టచివర-

శా. పన్నొల్లీలఁగ నల్లసిల్లిన భరద్వాజీయగోత్రార్ణవో
త్పన్న శ్రీఁగోదసూరిచంద్రుఁడు దలిర్ప న్వేంకటాచార్య శ్రీ
మన్నారాయణసత్కవీంద్రుఁ డొనరింప న్రమ్యమై యాంధ్రమై
యొన్న న్నారసమంజరీకృతిఁ జతుర్థాశ్వాస ముర్విందగున్.

వ. అనియున్నది. "సవసాలపురమునను౦డే పడమటినగరుధొరపై యంకితము
గా శ్రీమన్నారాయణయ్యంగారు చేసిన రసమంజరి యను గ్రంథము-"
దీనినిగూడ వీణె సుబ్బయ్య యే రాక్షసనామ సం॥ శ్రావణసు॥ షష్ఠికిఁ
బూర్తిగ వ్రాసెను. దీనితరువాతను సంగీతరత్నాకర మను సంస్కృతగ్రంథ
ము కొంత కలదు.

"భరతాఖ్యసుధాసింధుసంభూత ఇవ కౌస్తుభః
రఘువీరపదాంభోజమిళిందపదిచేతసా
గోవిందనామ్నా సంగీతశాస్త్రః స. క్షేపతోచ్యతే" ఇట్లు —

28 పత్రములుగలవు. కడపట- ద్విసప్తతితమే భేదే రసికప్రియనామకమ్ తజ్జాతం రసమంజర్యా రాగద్వయ మితీరితం ద్విసప్తతితమే వాశ్చజాతం రాగః ప్రకీర్తితాః" శ్రీరామజయం అనియున్నది.

(44) హాలాస్యమాహాత్మ్యము. గ్రం. సం 170.

ఇది యొకవచనకావ్యము దక్షిణమధురాక్షేత్రమాహాత్మ్యము. 71 యధ్యాయము. 8 ఆశ్వాసములుగ రచియింపఁబడినది. అధ్యాయాంతంబుల "ఇతి శ్రీస్కాందే మహాపురాణే హాలాస్యమాహాత్మ్యే... అధ్యాయః" అనియున్నది. ఆంధ్రీకరించినకవి- శ్రీపతి రామభద్రకవి- అతఁడు తనగద్యము నీక్రిందివిధమున వ్రాసికొనియెను.

ఇతి శ్రీమీనాక్షీసుందరేశ్వరసాంద్రకృపారసఁబ్ధ కవితామాధురీధురీణ కాశ్యపగోత్రాశ్వలాయనసూత్ర శ్రీపతికులపవిత్రచరిత్ర శ్రీగిరియమాంబాసత్కళత్ర సూరయామాత్యపుత్ర కవిరామభద్ర ప్రణీతంబైన హాలాస్యమాహాత్మ్యంబునందు వచనకావ్యంబున... ఆశ్వాసము."

కవి దక్షిణదేశస్థుఁడు. పుస్తకము దక్షిణదేశమునుండి వచ్చినదియె- వచనము నాస్తృతజటిలముగ నున్నది. వ్రాఁతపొరపాటులు గలవు. ఉభయభాషలయందును యమకములు తఱుచుగాఁ గనఁబడును. కొన్ని పంక్తు లుదాహరణమునకై చూపఁబడును.

"అశ్వినీదేవతలు చూచి యిది యపరిహార్యం బనిన నిరుద్యోగులై జాగులైరి. తద్రోగపరిహారార్థంబుగా నొక్క యుపాయంబు దేవరాసతీయపలయ ననిన వరుణముఖావలోకనంబుచేసి వానవుందు వినుమోనంబు లేదనిసుధాపారసమానవచనంబులు పలికినపుడు- ఏమహావ్యాధిపీడితులై పాకకృత్యులై యపమృత్యుపీడితులై కాలమృత్యువశులైనవా రెవ్వరో వారందఱు సుందరమూర్తి సందర్శనంబునఁ బునీతు లగుదురు గావున మనోవాక్కాయపరిశుద్ధుఁడై యాయభిషేకపాండ్యరాజాగ్రణి భక్తిప్రభావంబును, ఆదేవుని మహిమాతిశయంబును నీవు లెస్సఁగఁ బరీక్షించి తెలిసి తల్లింగార్చనంబు గావించితి వాయెనా నీరోగంబు తొలఁగు నిందుకు సందియంబు లేదు. అనిన శక్రుని వాక్యంబులు విని

వరుణుఁడు చొక్కమని యాచొక్కనాథుని శోధింపఁ దలఁచి గ్రక్కున లేచి యతనికి మ్రొక్కి మక్కువతోడ మిక్కిలి యెక్కువైన హర్షభరవశుఁడై చక్కగఁ దనపురంబునకుఁ జని యంత నొక్కనాఁడు- ఆరాజును సుందరరాజును జక్కన శోధింపఁదలంచి వరుణుఁడు సముద్రుని బిలిచి సముద్రగ నిద్ర లేచి నీయందుఁ గలజలచరపరివృతుఁడవై యనేకతుంగతరంగావృతంబుగ నామధురానగరం బుఁగబళింపు మనిన-"

పరిషత్పుస్తకభాండాగారములో నంజరాజకృత మైనహాలాస్యమాహాత్మ్యవచనముఁ గూడ నున్నది.

ఈరామభద్రకవిగ్రంథము "గర్భపురీక్షేత్రనిత్యనివాసులగు బ్ర॥ శ్రీలక్ష్మీనృసింహసూరినప్తృండును శ్రీలక్ష్మీనృసింహార్యపౌత్రుండును శ్రీరామార్యవర్యుల పుత్రుండు నగు నెందవగోత్రాశ్వలాయనసూత్రుండు నగు శ్రీసీతారామయ్యది." అని మొదలఁగలదు. వ్రాఁతచక్కనిది. మంచిస్థితిలో నున్నది.

(45) హరివంశము. గ్రం. నం. 4534.

ఎఱ్ఱాప్రెగడరచించిన పూర్వోత్తరభాగములతోఁగూడిన యొకతాళపత్రగ్రంథము. ఇందుత్తరభాగమున, చతుర్థాశ్వాసము తరువాత 5, 6, 7 ఆశ్వాసములు నేమానిభైరవికవి రచియించినవిగలవు. ముద్రితప్రతులలో నివిలేవు. 8 వ యాశ్వాసము, ఎఱ్ఱాప్రెగడ పంచమాశ్వాసముక్రిందను లెక్కింపఁబడు చున్నది. ౨౧౯ పత్రము మొదలు పంచమాశ్వాసము ప్రారంభమున- ఈ మీఁదట నేమానిభైరవావధాన్లకవిత్వము" అనికలదు. ౨౧౧ లో నాలవపంక్తిలో "యీమీఁదట యఱ్ఱయకవిత్వము" అనియున్నది. ప్రారంభము-

ఉ. శ్రీరమణీయకౌస్తుభశుచిప్రభలందున బింబితాంగియై
శ్రీరమణీలలామ తనచెక్కిటఁ జెయ్యిఘటింపఁగాంచి యా
త్మీరపుటల్కఁ దీర్పఁ దలఁచెఁ దోయ్యలిపాదములంటి యంటి వే
మాఱును మారుకేళి బతిమాలెడువెన్నుఁడుఁ మమ్ముఁబ్రోవుతన్.

చ. వరగుణశాలి కోటగిరివంశభవుం డగుశ్రీనివాసభూ
వరుఁ డతిభక్తితోడ హరివంశకథాశ్రవణైకచిత్తుఁడై
యరయుచుఁ బారిజాతహరణాదికథావళి లేకయున్నచో
సురుచిరదృష్టిచేత ననుఁజూచి దయామతితోడ నిట్లనన్.

గీ. ఎఱ్ఱనార్యుండు తెలిఁగింపఁడేలనొక్కొ, తెలుఁగుఁ జేసినపిదపను దొలఁగనొక్కొ
యీకథలునీవు దెలిఁగింపుమింపుమీఱ, బ్రకటనేమానిభైరవసుకవిచంద్ర।

క. వేంకటభర్తకు నీకృతి, వంకితముగ నేయునేత యగు నాతని హే
మాంకితరుచిదేదీక్ష్య, త్రాకంకణగతమైన కెంపుకరణిం బొలుచున్.
వ. అనిపలికి, తాంబూలాంబరజంబూనదాగ్రహారాదిప్రదానంబుల నాదరిం
చివ బ్రహ్మష్టాంతరంగుండనై షష్ఠ్యంతములం జెప్పెద-
అని షష్ఠ్యంతంబులు రచించెను. పైదానింబట్టిచూడ నీకవి పారిజాతాప
హరణాదికథ లింకఁ జెప్పి చేర్చియున్నట్లు తెలుచున్నది. భైరవకవి తనమూఁ
డవయాశ్వాసము పూర్తిచేయలేదు. చివర-
క. "హరిగరుడారూఢుండై, సురనగరీతులితభద్రశోభాంకితమై
మెఱసిన తద్ద్వారవతీ,పురమంతటఁ జూచె నపుడు భూపతితిలకా."
ఇట్టి భైరవకవికడపటిపద్యమును,
వ "అట్లుగాంచి భగవంతుండైన హరి మణిపర్వతయంత్రంబులను క్రీడాగృహం
బులును-" ఇత్యాది యెఱ్ఱాప్రెగడ వచనముతో సంబంధముకలిపెను. శైలి
కై రెండుపద్యములు-
ఉ. ఆతతకీర్తి కాశ్యపవరాన్వయజాతముఁ తోట వీరరు మ
ద్ర్యాతలు దేవపుణ్యజనభాసురదివ్యవిమానవాహవి
ఖ్యాతము లైతిరేకద సురాళికి శత్రుహ కార్యసాధనం
బీతఁ జేయఁగావలయుఁ జేయఁడు కూడదు మంత్రభేదముల్.
మ. హరిపై చేర దివిజారినాథుపయిఁ గోపాటోపమేపాఱఁగా
నిరవద్యామితకాంతిదర్శనదశాంధీభూతభూచక్రముల్
శరణార్థీంద్రముఖామరావనలసత్సైలభ్యనిర్వక్రముల్
వరధారాహతఘోరరాక్షసవిభాస్వన్నక్రముం జక్రముల్.
ఇక్కవి గద్యము. ఇది శ్రీమత్కల్యాళిగారిచరణసరసిజషట్పదాయమానమా
నసాభయకవితాసార్వభౌమబిరుదాంక వేంకట భట్టారకపౌత్ర సూర్యనా
రాయణ సోమయాజిసత్పుత్ర నితుందినసగోత్రపవిత్ర నేమాని భైరవావ
ధాని ప్రణీతంబైన హరివంశంబునందు......ఆశ్వాసము.
"ప్రమోదూతనామసంవత్సర శ్రావణబహుళ ౧౦ శుక్రవారము
వరకు రాజశ్రీ రావు రామయ్యగారికుమాళ్లు వెంకయ్యగారు హరివంశము
యిరవైమూడాశ్వాసాలు రాజశ్రీ కోటగిరి శ్రీనివాసరాయసింగరి ప్రతిని
సంపూర్ణంగను వ్రాయించిరి-" ఈపుస్తకమును, పెండ్యాల వెంకటసుబ్రహ్మ
ణ్యశాస్త్రిగారొసంగిరి.

వరువున నేగి యొక్క చెలి వయ్యెదఁ బట్ట నదల్చినంతలో
నరసములాడుచుం గురుకుచంబుల నంటిని గేలఁదోయిచే
నరగునఁబట్టి మోవిఁగొని సాహసమేర్పడఁ గ్రోలినట్టి మం. ౪౭
కర మనురక్తి నొక్కసతి కాంచన రమ్యఘటం బమర్చి తాఁ
బెరుఁగు మధించుచుండఁ గని పెల్చన నేగి పిఱుందఁ జేర వే
కరములు వాది చన్నుఁగవ గట్టిగఁ బట్టఁదలంచినట్టి మం. ౪౮
పురుషుఁడు నిద్రవోవుటకుఁ బోయి వెన న్నరగంబు వానిపై
న్నరముకఁ బెట్ట వాఁడదరి హాసముని పాఱఁగ నందు చిక్కానం
చురవడి వానితో యువ్వలిని నొవ్వగ మన్మథకేళిఁ గూడు మం. ౪౯
నరసిజపత్రనేత్ర యొకసందున జల్లములాడుచుండఁగా
బిఱబిఱ నేగి పిల్లలను బిండుగఁ గూర్చుక గేలిచేయుచుం
గరములఁ దట్టుచు న్సతిని గన్నులమూసికొఁ గౌఁగిలించు మం. ౫౦
. తరుణి యొకర్తు వెన్నకడిఁ దద్దయుఁ జేయుచు వంగియుండఁగా
నరసము నేగి వన్నగము సాహస * *

* * * *

నరసిరుహాక్షి యొక్క తె వెనక

* * * *

నిరతము నిట్లు చేయఁ గని నీరజగంధులు వల్లవ రత్నతోఁ
వరుసఁగఁ గూడి వాఁడిటకు వచ్చిన బట్టుద మంచు నుండఁగా
నరమర లేకపోయి యట నందఱిసిగ్గులఁ గొల్లలాడు మం. ౫౩
వెఱచినవాని కైవడిని వేఱొకగోపికపుత్రు వేణికన్
మఱియొకబాలు పెన్నిగకు మర్మముగా ముడిపెట్టియంత బా
లుర గుమిగూడి నవ్వుచు నులూఖలమెక్కుక నృత్యమాడు మం. ౫౪
త్వర నొకగోపభామిని ముదంబునఁ బాడుచుఁ జల్లచేయఁగాఁ
బరువులుపాట్లుగా నరిగి బాన కెగంబడి జుఱ్ఱుకోఁగనా
తరుణి యదల్ప నాకరము దానిముఖాబ్జమునందు రాయు మం. ౫౫
నరసని నాటకుం జని వెనక జలకంబుల నాడుచుండఁగాఁ
బరువడిఁ బోయి చేలములఁ బట్టి జరీయుత కంచుకంబులం
దరుణు లెఱుంగకుండఁ గొని తత్క్షణమే సురపొన్న నెక్కు మం. ౫౬

కరిగమన ల్జలంబుల వికాసమునంబులఁ గేలిసల్పి వే
గిరమున గట్టుఁ జేరి యిటు కృష్ణుఁడు వచ్చునటంచుఁ జేలముల్
బిఱబిఱఁ జూడ లేమి గని బెగ్గలమొందఁగ వేణువూఁదు మం. ౫౩

కరముల నెత్తి మ్రొక్కు లిడఁ గంచుక చేలము లెల్ల మీకు నేఁ
గరుణ నొసంగు వాఁడనని గట్టిగఁ బల్కిన వారలట్లు
స్మరణ మటంచు మ్రొక్కిన వెసం గృపఁ జేలము లిచ్చినట్టి మం. ౫౪

మురియుచు నొక్క గోపసతి ముద్దుగుల్కఁగఁ బాటపాడుచు
న్నసుఁడు రాఁ డటంచు మదిఁ జాల విరాళిని బొందుచుండఁగాఁ
బరువడి నేగి యా చెలిను పాయముతోడ వరించినట్టి మం. ౫౪

మఱచియు నిద్రపోవుటలె......

వరసఖ శైశవక్రియల నందఱు మెచ్చఁగఁ గ్రీడసల్పుచున్ ౫౮
నిరతము గోపికావణుల నెయ్యముఁ దీర్చి కుచాగ్రసీమపైఁ
బొరలుచు మోవియానుచును బొందుగ నుండెడి కన్నెంతు మం. ౬౦

*　　　*　　　*　　　*

సురవర బ్రహ్మసంభవ త్రిశూలులు మెచ్చి నుతింప నవ్వడ
న్పుర త్రితయాంగనామణుల బొంకఁగఁ జేయను బుద్ధరూపమై
తరుణుల మానము ల్గొనిన తండ్రివి నీకు జొహారు ప్రోవు మం. ౬౧

ధరఁ గలిరాక్షసాదుల వధం బొనరింపను గల్కిరూపమై
కరముల ఖడ్గఖేటకముఖాయుధముల్ ధరియించి నట్టి శ్రీ
హరియిదె నీదు దాసుఁడను నంజలి చేసెద నప్రమేయ మం. ౬౨

*ధరఁ జనియించు పెల్లఁ బరదారధనంబులఁ గోరునందుకా
తెరువునఁ బోవువారలను దేటి కనుంగొని మోహమందనా
విరసములాడి పెద్దలను వృద్ధుల గొట్టుట కాసుతుండు మం. ౬౩

వరునగ లేసిదంతిములు; వాదులు మెచ్చనికల్లు సున్నముల్
మఱచెడువాని విద్య ; ఫలమాఱును దెప్పెడు వానివిందు బల్
దురుసుల నాడు సోదరుఁడు ; ద్రోహిసఖుం డిలఁ గూడదండ్రు మం. ౬౪

---

* ఇక్కడనుండి నీతిమార్గపద్యములు.

తరుణిని బాలుఁ బక్వమగు దాసుని దండనసేయకుండినం
బొరుగులకేగు వ్యాజ్యములు బోరనఁ దెచ్చును గ్రిందఁద్రోయుఁ జేఁ
పురునటనుండి తెన్నును పహోహముగాదు నిజం బిదెల్లయు. ౬౯

గురగురలాడునోరు, పతికోపము చేయు నెదిర్చి మిక్కిలి
న్విరసములాడు భార్య, సుకవీంద్రులు మెచ్చని యాకవిత్వమున్
బొరుగున పక్వఁ గుత్సితులపొం దతిహీనత కూడదంత్రు మం ౭౦

నిరతము ధర్మహీనులకు నీతిపొకత్వముకగ్ని పెద్దల
గురులఁ గవీంద్రుల న్నరసి కొంచెము గొప్పనొప్పరించునే
మరణము నొందు నదిమయుకుంటునసే మఱి గర్వ లివ్వము. ౭౧

నరసుఁకు మెచ్చనట్టి సతి, సంభ్రమచేష్టలు, విత్తహీనుల
న్నరగినవేళ్ల, ద్రోహిపుగుణు త్రివి సంచినరాజు, పుత్రుపైఁ
గరుణయు లేని తల్లి తుదిఁ గష్టముఁ దెచ్చును వెస్టవచ్చు మం. ౭౨

వరకవికివ్వనట్టి ధనవంతుని సంపద యేటిపొంగునం
బెరిగిన న్రాను నోడయున పెద్దతటాకమునందునీరు నీ
ధరనిలువంగఁబోదు కరిదా భుజియించు కపిత్థమట్లు మం. ౭౩

దురితము చేయరాదు సతితోఁ గలహింపఁగరాదు పెద్దల
న్విరసము లాడరాదు పరవిత్తములన్ గ్రహియింపరాదు మీఁ
దరయక త్రుళ్లరాదు భువి నల్పులసఖ్యము చేయరాదు మం. ౭౪

వరపతి లేనివాఁడు హరినామము చింతన లేనివాడు తా
నరయునితోడు పాదమున కబ్బనిజోడు భుజించుమాత్రనే
ధర మృతిఁ బొందు కూకురు యథార్థముకూడను కీడటంద్రు మం ౭౫

హరిగుడి లేని పేట జనులందఱు కాల్నడ లేనిబాటఁ గ
మ్మరియును లేని పేట మతిమంతుని పాలన లేని కోటఁ నే
విరులును లేని తోఁట పభివృద్ధికిరా వట నుండరాదు మం. ౭౬

తరుణుల నమ్మరాదు తనుదాన మహాత్ముఁ డనంగరాదు తాఁ
బరిపరిస్త్రోవలం దిరిగి బాధల నొంది కృశింపరాదు నే
మటి కనుమూయరా దకలి మర్మను జాలము సేయరాదు మం ౭౭

తిరిపము వెత్తువారిఁ గని దిగ్గున లేచి కటంబుఁగట్టి తా
నరగున వచ్చి దంతములు సారకు గీటుచుఁ గంట నిప్పులం
గురియుచు హుమ్మటంచు నిటఁ గూయకు పొమ్మను దుష్టుఁ జంపు మం ౭౮

సిరి యిదె చాలునంచు భ్రమ సింధుర మట్టులు క్రొవ్వి మెట్టులం
గరుణను జూడక న్నిగుల గర్వము నొంది తిరస్కరించునా
దురితులు ముక్తిహీనులయి తూలుదురా నరకంబునందు వ. ౭౯

హరిని మహానుభావుఁ డని యచ్యుతుఁ డవ్యయుఁ డప్రమేయుఁ డీ
శ్వరుఁ డని పాటపాడుచును శాంతము నొంది ధరాతలంబుపైఁ
దిరుగుచునున్న సజ్జనులఁ దిట్టెడు దుష్టులఁ గొట్టుమయ్య వ. ౮౦

హరిభజన ల్సహింపక యహర్నిశముం ధనకాంక్ష చేసియే
వెరపును నైనఁ గాని యిల విత్తము నార్జనచేసి ధర్మము
న్మఱచు దురాత్ములంగలయు మందుఁడు చేరఁడు మోక్షమందు వం. ౮౧

దొరలతొ చాడిచెప్పుచును దుష్టచరిత్రము చాలఁ జేయుచు
న్నరులకుఁ గానివాఁ డగుచు నైజగుణంబులు మానకుండఁగా
విరసములాడు మానవుల వెంగలిబుద్ధులు మాన్పరయ్య వ. ౮౨

నిరతము నిన్ను నెన్నకయు నీపదభక్తులఁ జేరకుండఁగం
బరువడి దానధర్మము లపారదయామతిఁ జేయకుండఁగం
బరులకుఁ గీడుసేయుచు నెపంబిడుదుష్టుల రట్టుసేయు వం. ౮౩

కురకురలాడి భక్తజనకోటుల దూఱి హసించువానినీ
చరణయుగంబు నమ్మి నుతిసల్పుచు నుండెడువారి కావఁడల్
త్వర నమకూర్చునట్టి పతితాత్ముని త్రుళ్ళడఁగింపుమయ్య వం. ౮౪

పురుషుడు క్షత్రియుం డగుచు భూమిని మున్నతి పుట్టఁగావలెన్
ధరను మహాత్మపాదములు శ్రద్ధయు భక్తిని బట్టఁగావలెన్
దురమున శూరుఁడై రిపులఁద్రుంచి యశంబును బొంద మేలు వం. ౮౫

గురువులఁ దల్లిదండ్రులను గోవులఁ బూజసెయునర్హుఁగావలెం
బరహితము న్మది న్నిలిపి భక్తిని బెద్దల కన్నమిచ్చి తా
వరుసభుజించి పుణ్యుఁ డనువార్త వహించుట మేలుగాదె వం ౮౬

* నిరతము నిన్నుఁ గాంచుటకు నేరక సద్గురుఁ గానలేక యే
తెరువుఁ గనంగలేక తనదేహము సుస్థిరమంచు నమ్మి యీ
ధరనటియించువారలకుఁ దారకయోగముదేల నయ్య వం. ౮౭

* ఇంతటినుండి జ్ఞానమార్గము.

పరమగురూత్తముం గదిసి పాదయుగంబును బట్టి భక్తి నా
పురుషుఁడు చూపుమార్గమును బొర్లక లోని ప్రపంచమెల్ల సా
దరముగఁ జూచువారలకు దబ్బిలియీ దెలిగాధశీల మం. ౮౮
స్థిరమతితో రహస్యముగ సిద్ధప్రదేశమునందుఁ జేరి స
ద్గురువరు నాజ్ఞ నొప్పునను గూరిమితోడుత నొక్కపాదము
స్వరగునవంచి యామడనుఁ జక్కఁగ మూలముఁ జేర్ప మేలు మం. ౮౯
అరమర లేక వాయువును నంతట స్తంభన చేసి తిన్నగా
నెఱుకను దొల్త నుండు గిరి నెక్కి గజాననుఁ గాంచునట్టి యా
పురుషుఁడు పుణ్యుఁడౌ నతనిఁ బోలరు మానవు లంటివయ్య మం. ౯౦
వరగున దాని దాఁటి తన సాహసమేర్పడ స్వాధిష్ఠానమ
ద్గిరి నివసించి యచ్చటను సేవలభక్తిని దమ్మిచూలిని
స్వరుననుగాంచి మ్రొక్కు బుధవర్యుఁడు శ్రేష్ఠుఁ డటంటివయ్య మం. ౯౧
మతి మణిపూరకాఖ్యముల మారుతవేగముతోడ నెక్కి యా
గిరినివసించు నచ్యుతుని సేవలభక్తిని గాంచి మ్రొక్కు శ్రీ
ధరజయ పొందినట్టి సుకృతాత్ములు పెద్దలటంటివయ్య మం. ౯౨
వరుసగ దాని కావలను వాసి యనాహతకొండఁ జేరి యా
హరునటఁ గాంచి మ్రొక్కి వినయంబున నంజలిచేయువారలే
పరమకృతార్థులౌదురని పంకజలోచన తెల్పితౌర మం. ౯౩
పరువడి నావిశుద్ధమను పర్వతమెక్కి మహేశుఁ గాంచి యా
పురుషునకుం బ్రదక్షిణముఁ బాటిగఁ జేసి నమస్కరించు నా
నరసులు ముక్తులౌదురని చాటుచుఁ బల్కవె దేవదేవ మం. ౯౪
త్వర నదిదాఁటి యాజ్ఞయను దొడ్డగిరీంద్రము నెక్కి యచ్చట
న్వరుసగ నానదీత్రయము వాంఛను గాంచి నలక్ష్యమార్గులై
పరువడి షణ్ముఖుం గనిన భవ్యులు నావలె నంటివయ్య మం. ౯౫
వరగుణశాలివై సకలవాంఛల నెల్లను మాని ముందు స
ద్గురుకృప వేయిశృంగముల కొండను జేరి ప్రచండమూర్తివై
హరి నినుఁ గాంచువాఁడె ఘనుఁడౌ గురుఁడౌనని పల్కలేద మం. ౯౬
నరగున షణ్ముఖాంజనము సాహస మొప్పగఁ గంటఁ బెట్టిలోఁ
గురుతులు చూచ మార్గములఁ గొండలుఁ బల్లెలు దండ్రిగ్రామముల్
చెఱువు లరణ్యము ల్గనిన సిద్ధుఁ డనన్గనునంటివయ్య మం. ౯౭

విరివిగ శాంభవాంజనము విక్రమలీల ధరించి యంతట
స్సరసిజమిత్రమండలముఁ జందురు మండల మగ్నిమండలాం
తరములఁ జూడవచ్చునని తద్దయుఁ బల్కరె ముగ్ధులయ్య మం. ౯౮

వరనతఖేచరాంజనము సాహస మొక్క ధరించి చూడఁగా
వరమర లేక ముక్తి నిలయంబున నుండెను శోభనాంగి పే
రురమునఁ జేరవచ్చునని యుద్ధతిఁ బల్కరె బిడ్డలానమం. ౯౯

సురనుత భూచరాంజనము సొంపుగఁ దాల్చిన నెల్ల వేడుకల్
సొరిదిఁగనంగవచ్చు ఘుటశోధకుఁడై వెలుఁగంగవచ్చు నే
మరక ప్రపంచము స్సకల మర్మములం గన నౌనటంటి మం. ౧౦౦

ఉరుగుణశాలులై వడిగ నుత్తరశాంభవిముద్రతోడ భా
సురముగ సర్వజంతు సముశోభితహృత్కమలంబునందు నా
హరిహరు లబ్జగర్భ సురలాది పరాత్పరుఁ గాంతురండ్రు మం. ౧౦౧

వరమతి నైమనోవిజయ వైభవులై కరణక్రియంబులం
గలకలఁ గ్రోధవాసనలఁ గాలిచి శత్రుల గెల్చునంత నీ
చరణసరోజములఁ గనుట సత్యము సిద్ధమటంటి వయ్య మం. ౧౦౨

అరుదుగఁ జిమ్మచీఁకటిని నశ్వరపాటును బొందకుండఁగా
మెఱుపులగుంపుకైవడిని మెండగు దివ్య వెలుంగు నందు నీ
వరరుచిరప్రమూర్తిఁ గనువారలు నిత్యులు ముక్తులండ్రు మం
దరధర కుందసుందరరదా వరదా మురదానవాంతకా. ౧౦౩

వరగుణశాలి బాలయకు వారిజలోచనలక్ష్మమాంబకే
వరతనయుండఁ గృష్ణ కవి వైభవ మొప్పఁగ వృత్తపద్యము
ల్సరవి రచించితి న్సుకవిసంఘము మెచ్చఁగఁ బ్రోవు నన్ను మం
దరధర కుందసుందరరదా వరదా మురదానవాంతకా. ౧౦౪

ప్రభవనామసంవత్సరమార్గశిరశు ౧౧ తిరిమెల అక్కలాచార్యులవారి కుమా
రుఁడు రంగాచార్యులు వ్రాసిన ప్రతినిబట్టి.

పరశురామశతకద్వయము.

పరశురామపంతుల రామమూర్తి.

—। ఆటవెలఁది-గీతపద్యములు ।—

శ్రీశు నీశు భారతీశు భజించి విఘ్నేశుఁ గొలిచి కవుల నెంచి యొక్క
గీతపద్యశతము కీర్తింతు వినుమురా, పటుగుణాభిరామ పరశురామ. ౧
హరిహరాత్ములగు మహాదేవగురులింగ, మూర్తిపాదకమలములకు మ్రొక్కి
తన్నెఱుంగుయుక్తి తగ నెఱింగింతురా, పటుగుణాభిరామ పరశురామ. ౨
ధరణి లోకశాస్త్రతనువాసనాబద్ధుఁ, డగుచు విహితకర్మ మాచరించు
సద్ద్విజుండ ననెడి జనుఁడు మూఢుండురా, పటుగుణాభిరామ పరశురామ.
కాయ వాఙ్మనములు గలిపి సాత్త్వికవృత్తి, నీశ్వరార్పితముగ నెల్ల క్రియలు
సలుపునిర్మముండు సాధువిప్రుండురా, పటుగుణాభిరామ పరశురామ. ౪
విష్ణుమూర్తిరతుఁడు విష్ణుకథార్చన, ధ్యానకీర్తనామృతాతురుండు
పరమ విష్ణుభక్తిపరుఁ డుపాసకుఁడురా, పటుగుణాభిరామ పరశురామ. ౫
గురులనాశ్రయించి కోరిస్థానాంగభా, వాత్మసేవ లార్తి నాచరించి
పావనాత్ముఁ డతఁడు పరమభక్తుండురా, పటు. ౬
భక్తిఁ గలుగ సకలపాపంబు లణఁగును, పాప మణఁగఁ గలుగు భావశుద్ధి
భావశుద్ధిగలుగఁ బరమార్థ మబ్బురా, పటు. ౭
బహుప్రపంచకాంతఁ బరిహార మొనరించి, పారమార్థికేచ్ఛ ప్రబలమైన
ధీరుఁ డాగురూపదేశ యోగ్యుండురాఁ పటు. ౮
మంత్రమర్మ మెఱిఁగి మంత్రోపదేశతం, త్రం బెఱింగి శిష్యధర్మ మెఱిఁగి
తదుపదేశ మిచ్చు ధన్యుఁడే గురుఁడురాఁ పటు. ౯
తన్నుఁ దా నెఱింగి తనరూప మొకరికిఁ, దెలియఁజెప్పనేర్పు దెలిసికరుణ
బోధసేయువాఁడె పో సద్గురుండురాఁ పటు. ౧౦
తనువు నిజముగాదు తా నిజంబని మది, నెఱిఁగి పారమార్థ మిచ్ఛయించు
సజ్జనాశ్రయుండు శ్రవణాధికారిరాఁ పటు. ౧౧
ఇహసుఖంబు లిచ్ఛయించక వర్జించి, పరసుఖంబు లాసపడక మించు
సజ్జనాశ్రయుండు శ్రవణాధికారిరాఁ పటు. ౧౨

కరణమతుల గెలిచి కర్మంబువరమించి, దోర్పుశ్రద్ధ గలిగి యుక్తిఁ దగిలి
సజ్జనాశ్రయుండు శ్రవణాధికారిరా, పటు. ౧౩

అన్యపదవు లొంద నభిలాష సేయక, యమృతపదవి నొందనాసపడెడి
సజ్జనాశ్రయుండు శ్రవణాధికారిరా, పటు ౧౪

సద్గురుండు నిట్టి సచ్ఛిష్యవరునకు, బోధసేయు తత్త్వబోధ నీకు
తెలుఁగ వరుసతోడ తెలిఁగింతు వినుమురా, పటు. ౧౫

మును యమాది యోగములు సాధ్యములుగావు, సాధ్యమైనమహిమ సంభవించు
మహిమలబ్బ ముక్తిమార్గంబు దప్పురా, పటు. ౧౬

తనకుఁ బరున కద్వితాదాత్మ్య మొందించు, నదియె రాజయోగ మదియుఁ ద్రివిధ
మయ్యె సాంఖ్యతారకామనస్కము లనఁ, బటు. ౧౭

చిత్తచలన ముడుగఁ జిత్కళా నాదసం, ధాన మందఁ జేయుఁ దారకంబు
పొసఁగ సాంఖ్యమునకుఁ బూర్వాంగ మదియురా, పటు. ౧౮

స్వానుభవము గలుగ సంసారదుఃఖోఘ, శాంతి నొందఁ జేయు నదమనస్క
యుక్తి సాంఖ్యమునకు నుత్తరాంగంబురా, పటు. ౧౯

అట్లుగానఁ దారకామనస్కములకు, ముఖ్య మతిశయంబు మోక్షదంబు
సాంఖ్య మదియు మొదల సాధింపవలయురా, పటు. ౨౦

పుడమి నొక్క జనుఁడుఁ బుట్టక మునుమున్నె, బొడము జనము నమసిపోవు
దుదిని దిక్కుమాలి యొక్క దేవుఁడే యుండెరా, పటు. ౨౧

అతఁ డేకమనెడి యాగమార్థంబుపై, వెలసి సృష్టి మొదట వేద్యుఁ డయ్యె
శాస్త్రమున నఖండ సత్యాదిరూపుఁడై, పటు. ౨౨

ఏక మయ్యె సముఁడు లేకుంట సేవకా, రార్థమయ్యె విషముఁ డబ్బకుంట
నద్వితీయుఁ డయ్యె నగుణుఁడై యుండుట, బటు. ౨౩

ఇదియు నదియు నట్టి దిట్టి దింతంతని, పలికి చెప్పఁ జూపఁ దలఁపరాని
బ్రహ్మమగుచుఁ దాను పరిపూర్ణుఁ డగునురా, పటు. ౨౪

దేశకాలములకుఁ దెగక వస్తువులగు, భూతభౌతికముల పొలుపు లేక
నిండియుంటఁ దానఖండరూపుండురా, పటు. ౨౫

ప్రకృతిభూతములును బ్రహ్మాదిసురులును, జనమృగాదు లెల్ల నమసిపోవ
నమయకుంటఁ దాను సత్యరూపుండురా, పటు. ౨౬

సీ. రమణీయనాయకరత్నంబు నంటంగ హేమవల్లికి వేళ యిదె యటంచుఁ
జంద్రరేఖకు నబ్బసాంద్రాంధకారాళి చికురముల్ దెరలించు చేగయంచుఁ
గృష్ణమేఘముచెంతఁ గీల్కొని మెలఁగంగ విద్యుల్లతకుఁ జాలువెర పటంచు
నిదె పర్వమంగళాస్పదనాదలంటాగ మందాకినికి నేర్పుఁ జెందు నంచు
విధుని సేవింపఁగను దార విత్త యనుచు, నీలవేణికి గోవిందు నెలవటంచు
నంబుజాక్షులు నర్మోక్తులాడుకొనుచుఁ, గడు ముదంబొప్ప మధువైరిఁ గ్రమ్ముకొనఁగ
సీ. స్నిగ్ధంబులై మించి చెంతలచూపులు రమణ నీలాబ్జతోరణము లనువ
*సేదనీరొగిఁ గ్రమ్మి చెన్నారు నెమ్మోము సమరందపంకజచ్ఛాయఁ బూన
నవవిల్లుపల్లఁ బోలిననీఁపుపై వాలుచందమొందుచుఁ గీలుజడ చెలంగ
బిగువుకెంపుకర(ము)లో బెడఁగుదిట్టమెఱుంగు జన్నుమిట్టలొకింత చలనమొంద
హారములు దూఁగఁ గానసియాడఁ దొడఁగ
వలచునూఁపులు పెంపెక్క పళులు నిక్కఁ
గంకణధ్వను లలతాళగతుల నెనయ
శౌరితల యంటె నొక†మహోదారజఘన. ౭౪

వ. ఇట్లు యదుకుంజరుండు సాభ్యంజనుండై యొక్క కుంజరయాన కైదండ
యొసంగఁ గ్రొమ్మెఱుంగు నండగొను ఘనాఘనంబునుపున ధరాధరశృం
గోన్నతం బగు నవగాహనగేహంబుఁ బ్రవేశించి యొక్కమించుఁబోఁడి వల
పులు నించు మంచిగంధంబు‡టటకలిం బెన్నెరుల నూనియ §గ్గుఁగ్గిదగ్గఁ
జేయ మఱియొక్క కొమ్మ కమ్మతావు లూను జలంబుల జలకం బార్ప నొ
క్కరంగులాఁడి బంగరురంగుల తెఱుఁగుల మఱుంగుపడఁ జేయు దువ్వలువకవ
యొసంగ నుత్తరాధరాంగంబుల ధరియించి కొందఱు మందయాన లమం
దానందంబున నెడనెడ మంగళారాత్రికంబు లొసంగ వాసంతికకుసుమ
విచిత్రాస్పదంబును జంపకమాలోత్పలమాలికాభ్రమరవిలసితలసితంబును
మంజుభాషోర్వశీసుమశ్రీమనోహరంబును నానాపదార్థసమృద్ధంబును బ్రస
న్నంబు నతిమధురధ్వనిసమాలింగితంబు నస్పృష్టదోషలేశంబు ననుగతాఖి
లాలంకారంబు నగుచు మహాకావ్యంబుతో నక్కసక్కెంబు లాడు వివాహ
వేదిం దా నాయకరత్నం బగుట నధివసించి కొంద ఱిందువదనలు కురుల
తడియార్చి సంస్కారధూపంబు దీర్చి జలార్ద్రానిలంబులం దేర్చి సురభిళకు

*సేదనీరొని-మా. † మహాదార-మా. ‡ టలకలబున- § దంగంజేయ-మా,

సుమమాల్యంబులం జేర్చి యంతరేకాంతపరిపూర్ణతా బహిరుదీర్ణసత్త్వ
గుణవైభవభ్రమంబు నవగమించు దివ్యచందనలేపనం బమర్చి యమూల్య
రత్నకలాపంబులు తత్తదుచితస్థానంబులఁ గుదిర్చి యాకాళిందీముఖారవింద
* దర్శనాదర్శనం బీయాదర్శనంబు దర్శింపు మనుచు మనోభవప్రతీతదర్శన
ప్రదర్శితబింబప్రతిబింబైక్యంబె తద్దర్శనకౌశ్చితంబుసేయం దగు ననుచునో-
రొక ముకురకపోల రొకనిద్దంపు నిలువుటద్దంబుఁ దెచ్చి ముందట నిడ
నయ్యవసరంబున నచ్చంపునెలదాల్పు నబ్బాములమొకిమీనికిం బ్రాతిభ
ట్యంబు వాటించి యఖండచండకిరణమండలంబు దాల్చెనో యన నలరారు
మణికిరీటంబుగల శిరంబును గచప్రచయసజలజలదకరిగళన్ముక్తాఫలజాలం
బుపోలిక వెలుంగు తెలిమ్రానిపువ్వుల బాసికంబును దద్గంధాస్వాదనలోలు
కబంభరడింభంబులవిడంబించు నలకంబులు గలయలికంబును దావితామర
పువ్వును మదిఁగదురఁ బఱతెంచి కదలకనిల్చు తేఁటికూనలేమనఁ బొలుచు
కస్తూరితిలకంబుట్టుగల నెమ్మొగంబును నిజాంతేవాసులం బ్రోవ మనవి
సేతెంచి కర్ణాంతికంబుల నిలుచు వేలుపుతొలువేలుపుజ్జలనుజ్జగించు నాణి
సుపాణిముత్తియంబుటొంటులు గలకర్ణద్వయంబును సకలంకాపూర్వశశాం
కశకలశంక నంకురింపఁజేయు వివాహాసకథ్యోచితకజ్జలబిందువు పొందుఁ
గొను కపోలతలంబును గంధరాభిధానబంధురకంబునిరర్గళసర్గతిమౌక్తికమణి
రాజరాజాలో యనఁ బురణించు మనుదంచన్ముక్తాహారభేదంబులు నంతరనవకాశ
బహిఃప్రకాశద్ర(వ్య)విషయకానురాగంబు పెంపుఁదలపించు కౌస్తుభనామ
మణిసార్వభౌమంబును గలశ్రీవత్సవనమాలికామనోహరవిశాలదోరంత
రంబునునవికలమణికీలితబలభిదుపలస్తంభజృంభణసంభావితంబులగుచిరత్న
రత్నకీలితకేయూరాంగదవిలసితభుజాద్వయంబును మణిబంధప్రభావలయం
బన నలరారు మణివలయంబుల నలరుకరంబులును నిజోదరాంతరావసదనం
తవనజజాండభాండస్థైర్యకార్యార్థంబనా నిబద్ధమణిమేఖలం బగు కటిప్రదే
శంబులును జెలినీటిమేటి† తమ్మిమెమ్మి నా మగరాల తేటనీటు లంఘా
టించు కటకంబులు గలపదద్వయంబును గలిగి లక్ష్యాలక్ష్యపదార్థజీవితం
బగునమ్మహాపురుషునకు నిట్టియలంకారతయబ్రమే యనుచు నార్యులెన్న
వెలుంగుచుండె నప్పుడు.
రాగి

* దర్శనంబియాదర్శనంబు. † తెమ్మె.

గీ. కంజనేత్రుండు బహుపరిష్కారయుక్తిఁ, ద్రిగుణసంబంధభవ్యతఁ దేజరిల్లు
నపుడు సత్స్మృతితో మైత్రి నందికొనియె, నొకయెడో మతతక్షునై యుండెఁగాని.

క. మును హరునికంటిసెకలం, జెనసిన యొకమదనుఁ గనియె శ్రీకాంతుఁడు దాఁ
గన వింతపెక్కికొడుకై, మరుదు ననంఖ్యాకసుతమదనులఁ గనియెన్.

వ. అంత. ౮౮

ఉ. ఐకువరాంగ్రు హంసగమనయామిని క్షీరపయోధిపీఠికా
వాదరదానదక్షిణత నల్లఁగ మేల్గజకంపురాలబ
త్వేదిక నిల్పి నెన్నుదుటఁ బ్యాదిరి కొజగింపుచు నక్షతల్
వాదవలేని పీఠంబునఁ బాటలనీటుల * గొల్లు లొప్పఁగన్. ౮౯

క. ఉసుగు వెలిపిల్ల దేనకి, కొడుకి నెత్తుదు నీటఁ బొట్టికొడుకై యమరెం
గొడుకగురు నీకు మకరుం, డుసుగర లందఱుకు మరువ కునిదా నిటు.

గీ. అనుచుఁ జెలియలు మధుకోత్తు లాడుచున్నఁ
బడఁతి యొక్కర్తు మిగుల నేర్పరి సుగంధ
తైలమున నింతితల యంటి తార్చి తీర్చి
నానెముడి సంఘటించెను నానెముడికి. ౯౧

గీ. కులుకుముడిగూడనిద్దంపుఁగురులసొంపు, గుంపుగనుపట్టునప్పటఁ గుందరదకుఁ
దాళతర్యంబుమీఱఁగఁ దైలరసము, వఱపిదిద్దినమరునికృపాణియనఁగ.

గీ మచ్చికంటులమోదంబు హెచ్చివచ్చి, పసుపునలుఁగార్చినప్పుడప్పడఁతిమేను
దీపరొప్పారెఁ గాఁకలుదేరి † మెఱుఁగు, బోకఁ గైకొన్నపైఁడితళుకు యనఁగ.

చ. అలకలఁ గొన్ని మీఱుకుటిలాలకయొక్కతె దివ్యచందనా
మలకము నాన నిగ్గువడిమానఁగఁ బెట్టెను మేలుతావులం
జిలుకునవాంబుపూరములఁ జెల్వ మఱొక్కతె చెన్నుమిన్నఁగా
జలక మొనర్చె నొక్కచెలి చక్కఁగఁ బైతడి యొత్తుచుండఁగన్. ౯౪

గీ. వనిత యొక్కర్తు మేలుకువ్వలువఁ దెచ్చి, సొంపిడిఁ గట్టఁగనప్పుడు సూర్యజాత
నప్రసాదళరజ్జాతజలదపటల, ‡ రేజితాకార యగుచంద్రరేఖఁ బోలె. ౯౫

క. చెలియొకతె చెలువయాదలఁ, గలతడిమడిగింప నొక్కకలికి సుగంధో
జ్జ్వలధూపధూమ మొసఁగెన్, జలముగ్ధామములు జన్యజనకము లనియో.

---

* కొల్యు-మూ. † మెలఁగు.పా. ‡ రేజితా-మూ.

—॥ కాళిందిని చెలు లలంకరించుట ॥—

ఉ. ముచ్చటగాఁగ నొక్క చెలి మోహనగాత్రికిఁ గొప్పు దిద్దఁగాఁ
బొచ్చములేని మేల్వలపుఁబువ్వులదండల గొప్పుగొప్పఁగన్
మెచ్చుగ నిల్పె నొక్కచెలిమీనవిలోచన సాటి గైకొన
న్వచ్చు నరాతులం బఱప వచ్చిన కీర్తులమూర్తులో యనన్. ౯౭

చ. కుటిలములైన ముంగురులఁగూడి మెలంగెడు కామినీమణీ
నిటలమునందుఁ గస్తురిని నెచ్చెలియొక్కతె బొట్టుఁబెట్టఁ దాఁ
గుటిలతమాన ఫాలమయి కోమలచంద్రుఁడు వంకపూనుచుం
జటిలకలంకముం గుటిలసంగతి మిక్కిలిఁ గాంచెనో యనన్. ౯౮

క. పంకజముఖి కొకనెచ్చెలి, పాంకపుసీమంతవీథిఁ బొందుగ నిలిపెం
గుంకుమచూర్ణం బహితా, తంకముగాఁ గబరి పీరతం దాల్చెనన్. ౯౯

చ. నడుమ మహేంద్రనీలమణినాయకమౌ మగరాల బొట్టుచేఁ
గడునలరారు ముత్యపుఁజోకాటపు బొట్టు నెలంత కొప్పెడున్
విడువక పేఁక నెచ్చెలులు వెంబడి జాల్గొనిరా ముఖాభయం
బడి ముఖచంద్రుఁ గొల్చుటకు వచ్చిననింపుశశాంకుఁ బోలుచున్. ౧౦౦

గీ. కంటఁ * గాటుకఁ దీర్చెను గలికి యొకర్తు, సరసిజాక్షికిఁ గనుదోయి † సామ్యసాక్షి
దళిన మొనరింపఁగోరినఁ దాదృగీక్షు, కల్గుసిద్ధాంజనముఁ బెట్టుకరణిఁ దోఁప.

గీ. ముద్దులాఁడికి నొకబోటి ముత్తియంపు, మేలిముంగర ముక్కున ‡ మెఱపనొప్పె
నధరమాధుర్యమాసింప నవతరించి, చెంతమెలఁగెడు నమృతంపుఁజినుకనంగ.

క. శ్రీకారసామ్య మాకృతి, నేకా దర్శప్రకాశ నేనియుఁ గలదౌ
జోక(ను)వీనుల(న)తులా, ఁకపునవరత్నకుండలములు దైవాఱెన్. ౧౦౩

క. అంజనరుచితీవ్రాసిత, మంజులతరనలదపాంగమంజరి మిగులం
గంజాక్షి గండతలమున, పంజ§రుచిరంపుబిందు వందముఁ జెందెన్. ౧౦౪

క. అరుణాధరయరుణద్యుతి, కరణాధరసీమఘటితనవ్యగలక్తా
స్ఫురణంబుఁ గనక యొకచెలి, తిరుగఁ ఘటి(యి)ంపఁదలఁచి తెలివిన్నాణెన్

గీ. తొలఁగకుండు సువర్ణబిందువులఁజెంది, మధురబంధంబుగాంచి సమ్మదమునించి
సాధువాగ్రీతిఁ గైకొన్న చారుకంచు, కంబులోఁజన్నుఁగవ వ్యంగ్యగతిఁ జెలంగె

* కాటిక- † సామ్యసాక్షి-మూ. ‡ మేరవొప్పె-మూ. § రతంపుబిందు-మూ.

చ. ఉరుకరిరాజకుంభములయుద్ధతి మానిది లజ్జ నూజ్జిత
స్ఫురితయశస్సితం బగుచు శోభిలుదానికిఁ దద్వినిస్సర
ద్గురుతరమౌక్తికావళులఁ గూడుట యబ్రమె యంచు నెన్న న
త్తరళమృగాక్షి చన్నుఁగవ దాలిచె గంధపుఁబూఁత హారముల్. ౧౦౭

ఉ. నీలపురాలకాంచికయనిందితరోచులు క్రిందఁ బర్వమా
మేలగురోమరాజికుది *మేరుచు(నుంకుట) నాభి నామగా
వాలములో మెలంగెకు నవారితనీలరసంబునిం చి యు
ద్వేలముగాఁ దనూచ్ఛ్వసితధీ నిరువంకలఁ జేయు నింతికిన్. ౧౦౮

క. చారుకరపల్లవాంకిత, సౌరాజిలు బాహువల్లిక నతివకునమరెన్
హీరమయకంకణాకులు, సారలతాంతములమేలుచాయం గనుచున్ ౧౦౯

క. మదదంతిగామినీమణి, పదపంకేరుహములందుఁ బాయక నిలిచెన్
మృదుమధురనినాదంబులు, †పాదలఁగఁ హంసకములతులపూర్ణద్యుతులన్

గీ. ‡నహావనత్పతికరత నే నవతి గాదు, పంకజావాస కీశరత్నద్యుతయను
నిరుపమావేలసౌందర్యనిత్యపదత, నేని యల్లక్ష్మి నవతియయ్యెందు వదన ౧౧౧

చ. ముకు(కుఁ)రనంబు(వ)క్రతయు మోయుటగాని నసూక్ష్మవృత్తితన్
వదలుచు వృశ్చికం గొనుచు వాసివహించినఁ జిత్రరేఖ దాఁ
బొదలుచుఁ §గాత్రికతృణదఁ బూని మెలంగిన యద్ది సాటిగా
మది మదమావహిల్లుఁ జెలినుండితపేశలదేహయష్టికిన్. ౧౧౨

గీ. కమలలోచనపాణిసంగ్రహణకారి, నిరతిశయభాగ్యవర్ణాళిసీటుఁ గాంచి
నలలితాకృతి ఫాలదేశంబునందు, భామ కలరారె ముత్యాలబాసికంబు.

—। వివాహవర్ణనము ।—

క. అప్పాట మహీసుకోత్తము, లిప్పుడె సుముహూర్త వేళ యెడలే దనఁగా
రప్పించిరి తెరమఱుఁగున, కొప్పులకుప్పను ముద బు లొప్పులు గుప్పన్.

చ. వలితెలివచ్చడంపుఁ దెర శర్వినెచ్చెలిమోము దాఁగనన్
హరిసయిదోడు శారదఘనాంతరపూర్ణనిశాకరుం బలెం
గలికివరాననాంబుజము గన్గొనఁగాఁ దనుకించియుం దదా
కలన ధరింపదమ్యెఁ బయఁ గ్రమ్మెడు దట్టపుసిగ్గుబల్తెరన్. ౧౧౫

*మిగు-మూ †పాదలకహంసకలము-మూ ‡సహావసత్పతికర-మూ §గాత్రికతృణతపూన-మూ

క. మధురత్వాస్యరచారము, న్నధికతరరసాస్వాదస్తుండగుచు నొనర్చెన్
మధురైరి కన్నుఁ దలఁచుగఁ, బధికముహాభాగ్య మొనరుబలువేలు పొగడ.
చం. జలరుహరాగనీలమణిసంగతహీరమయంపుఁబాత్రలన్
జలరుహనాభపాదజలంబులు భక్తిపసిన్ని వారిధా
(ర)లఁగడిగెన్ దివాకరుఁడు రాణి యొసంగఁగఁ దస్మణిప్రభా
కలనఁ ద్రివేణికాజలము లైవడి పాత్రజలంబు లైవడిన్. ౧౧౮
గీ. సాత్త్వికస్వేదమకరందసహితకమలకర, హారికరాబ్జంబు ధారోదకాలిసి క్త
మగుచు వాస్తకరస్పర్శ నతిశయిల్లె, నాతి రవియిచ్చు బ్రహ్మార్పణ మ్మటంచు.
ఉ. చేతనమాత్ర *విజ్ఞగతి (శ్రీ)కతిగా మదిఁదల్చి యాప్తసం
జాత నొసంగువాఁడు నిజజాతినమల్లభనప్రదాయి నా
నీలతి నాదిదేవునకె యింతినొసంగినయర్ఘముండు వి
ఖ్యాతిగ లోకదీపకత గాంచెఁడె యంచు నుతించి రుత్తముల్. ౧౧౯
క. తెరదొలఁగ వరుఁడు చెలి వా, తెరసోగములు గనఁగ మొలకఁదీ ప్రపుమరువా
తెరగలుగు(?) తెలిన సిగ్గుల, తెర తమిమిగులంగ మదిని దెరలన్ సాగెన్.
గీ. శుభగుణాన్విత మైనయాసుకతికంఠ, మునకుఁ దన్మృత్తనిర్మాకు గనికంబు
వెల్లు సరియగునమరీతి యింతి† గాలికి, నిభఁగుపొందుగఘటియించెసుభగుణంబు
చం. చిలువగు తేటల న్నిగుల (శ్రీ)నిరుపొందిన ము త్తియంబు లా
నెలనోర యింతియాఁదలను నిల్పిన నావృతిపైరమూని య
స్ఫటికముగ లంచు వచ్చి కయిఁ గ్రమ్మిన మించులు నా మొలంగనై
యొలపుల‡తీఁగనై మొలఁగి యొప్పును మొగ్గలనిగ్గ దిగ్గమన్. ౧౨౨
క. వరమాణిమయ (శ్రీ)హారి, శిరమున ముత్యాలప్రాలు చేదోయి నిడెన్
నారి(తన)వ తల్పితంబై, కరమరుదుగ నవుకు పుష్పమున సొంపొప్పెన్ ౧౨౩
సీ. వరబలికారి హెచ్చరికలమాటలు తేటమాటలాఁడుల§ తేటనీటుపాట
లభిలానవద్యవాద్యారావములు సామముఖవేదరవములు భూరిశాస్త్ర
వినదముల్ దర్పణనేర్పుఁబల్కులు హానమధురధ్వనుల్ వస్త్రసుస్వరములు
స్ఫీతభూషాగణాకింజితంబులు వందికొల్లకుల్ మాగధస్వానములును
సకలసురమానినీమనుజనుసన్నుత్యయుక్త
జయజయధ్వానములు నొక్కసమయమునను

*వజ్జ్రగతి- మూ. †కొలికి-కంఠముకి ‡తీగనై- మూ. §లోలోటలనీటు-మూ.

గలసికొన నైన యవ్వింతకలకలంబు
చాల దీపించె దోయింటి ప్రాలవేళ. ౧౨౪

క. పువ్వులదోయిటికయ్యం, బవ్వనితావరుల నలరఁ *నందించెఁ గడుం
బువ్వులరువ్వులకయ్యము, పువ్విలుతుని నసమ నలరఁ బొందింపంగన్. ౧౨౫

వ. అంత. ౧౨౬

ఉ. వేలిమివేళయందు నరవిందదళాయతలోచనామణుల్
వేలిమిపాట రాగములు వింతలు వింతలుగాఁగఁ బాడ సం
దోలి నడంగె నారదముఖోర్జితగుర్జరగాయనప్రవే
కాళికరాజ్ఞనంవన కుదంచితమంజువిపంచికార్భటుల్. ౧౨౭

గీ. ఇంతిహృదయావనచ్ఛిరమేఘమాన, మదనదావానలజ్వాలమద మణఁగె
బహిరవిరహితవైవాహపవనమిత్ర, ధూమకీలలు మిగుల నుద్దామములుగ.

క. ఇద్దఱు వేలిమివేళ, న్నిద్దపువజిరంపుఁబీఠి నెఱిఁ గదియంగా
నిద్దఱికిఁ గూర్చువాఁడై, యిద్దఱినంటున మరుండు నిఱికి వసించెన్. ౧౨౯

చ. పొగ సొగయంగ ముద్దుచెలిపొందిక కాటుకకంటికొనలన్
దిగియెడు నశ్రుబిందువులు దీర్ఘరుచుల్ దలపించు నీలపుం
జిగిబిగిఁ గాంచు ముత్తియపుఁజిప్పలలోపలనుండి వచ్చు హే
తుగుణములై(న) ముత్యముల దూఁగొనుకప్పు మెఱుంగు పొంగుఁగన్. ౧౩౦

క. పొగనెపమున నొకవంకకు, సొగసులనెమ్మోము సిలిపి చూచెను నపలా
పొగయుకటిచాయచూపుల, మగని తెలుపుటొంట్లు నీలమణులై తనరన్.

ఉ. కమ్మలపచ్చరాపయిఁడికాంతులు చూపులతెల్పుకప్పులో
ఝుమ్మడిఁ బాదపల్లవమహోజ్జ్వలకాంతులఁ గూడి పంచవ
ర్ణమ్ములముగ్గుపేడ(దన)నాథుని వెంటఁ బ్రదక్షిణమ్ము చో
క్కమ్ముగఁ జేసెఁ బద్మహితుఁ గాదిలికూఁతురు నీటిచూలికిన్. ౧౩౨

మ. ననఁబ్రొల్కైను వేళఁ బద్మముఖ యంచత్స్వాద మాద్యత్కరం
బునఁ బట్టింపఁగఁ గృష్ణమాసనముగన్ మోదాతిరేకంబునం
గనకాంగీమణి కబ్బుసౌఖ్యమహిమం గంజాస్త్రపీరాగిణీ
కనదేకాంతవిభుత్వవైఖరులు లెక్కల్ సేయఁగా శక్యమే. ౧౩౩

---

*బొందించె. మూ.

క. నీలవణిమయపునవిక, ల్పాలామణి ద్రాక్షె శౌరికరతంత్ర(ర)చే
జాలుకొనసడుగురుచులను, నీలోపల వజ్రరాగనింద యొనర్పన్. ౧౩౪

ఉ. మోదముతో సుభద్ర చెలిమద్దులగండతలంబునందు పా
మోదనిశాకకర్దమము పొందుగ నించెను నవ్వులాటకై
నీదుకపోలభాగమున నిండి తొలంకెడు తేటమిన్న యో
కా దిపు డేనొసంగునిశకాంతులు మేలె యటన్న కైవడిన్. ౧౩౫

చ. హాసనను జెక్కుటద్దమున నర్మమనందన సత్యభామినీ
విరచితసంజ్ఞ పూర్వకృతకశ్రుతమైత్రియు హెచ్చరింపఁగా
స్ఫురదరుణాంపుఁ గుంకుమము పూసినఁ దచ్ఛవి యొప్పెఁ దేటి (దే)
హారుచిఁగనంగ మోము గను సద్భుతరాగము నీడయో యనన్. ౧౩౬

చ. ముసిముసినవ్వు తేటలను ముత్యపుఁ బాపటచేరుచాయలుం
బసగలముక్కుముత్తియపు బల్జిగియున్ గుమిఁగూడి ధారయై
మసలుచుఁ బోయి మింటికొన మంచిరుచిం దనరన్ వసిష్ఠుతోఁ
బొసగెను నైదువం గసమెఁ బుణ్యచరిత్ర మొసంగ ప్రెఖ్ఖుచన్. ౧౩౭

గీ. పురుషతల్లజు పెండ్లి సిప్పుడుభుజించు
మధురచతురాన్నములు మీఁద మనసుసబ్బ
జేర్చిఁ కృష్ణుని కింకొక్క పెండ్లియైన
దిరుగ నతెంచు పుణ్యంబు దీరదేని. ౧౩౮

క. అని యెన్నుచు రుచులానుచుఁ, గొనకొనెనెమయుంబు లెన్నగొనుఁడా యనుచుం
దినఁదినఁగ వింత లనుచున్, జనత తదన్నానుభూతిఁ జాలం దనిసెన్. ౧౩౯

సీ. మంచిభోజన మబ్బె మాగధత్మీతిపాలసలలితపరిణయోత్సవమునందు
నవి చెప్ప నేటికి నంతకంటెను మేలు వెలయు కాశ్మీరేశు పెండ్లిబంతి
యాబంతికి తయేమి యంతకు(మి)క్కిలి బంగాళపతి పెండ్లిబంతికూడు
అకూటివస యేమి యంతకంటెను బాగు వంగేశు పెండ్లిలో వంటకంబు
అవివచింపంగ నహ్యమా యంతకంటె, నెక్కుడై చక్కనై నాల్గు సాక్కఁ జేసెఁ
* బోల్కి తెసదివారి పెండ్లిబోననుచు, జనులు మృష్టాన్నములఁ దృప్తిఁగొనిరి చాల.

గీ. ప్రోలుసారఁబడి విడలుచుఁ బురుషచంద్రుఁ
డురుతరోజ్జ్వల ఒణిసాయుతోత్తమాంగ
మభినవలతాంతవిశదంబు నగు(టఁ)బాఁవ
పాన్పునగియొను పెండ్లిపాన్పు పెక్కై. ౧౪౦

* పోల్కి చెనిడిందా.